WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి : 1
సంచిక : 74
మంగళవారం
19.11.2024



# రుణమాఫీ చేశాం

## దమ్ముంటే కేంద్రం తరఫున కమిటీని పంపండి

- వచ్చేందుకు డబ్బులు లేకపోతే నాకు చెప్పండి
- నేనే ప్రత్యేక విమానాన్ని సిద్ధం చేసి పంపిస్తా..
- ప్రధాని, బీజేపీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, నవంబర్ 18 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ చేస్తున్న విమర్శలకు సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీపై దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం తరపున ఓ కమిటీ వేసి తెలంగాణకు పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ పెద్దలకు సవాల్ విసిరారు. రాష్ట్రానికి వచ్చేందుకు కేంద్రం వద్ద దగ్గర డబ్బులు లేకపోతే చెప్పాలన్నారు. తానే నేనే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తానని చాలెంజ్ చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న సీఎం రేవంత్.. సోమవారం పుణేలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మేం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేసి చూపించామన్నారు.

మిగతా 2 లో

## వేములవాడ అభివృద్ధికి రూ.127.65 కోట్లు

02



రేపు పనులు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## గల్ఫ్ బాధిత కుటుంబాలకు సర్కారు భరోసా

- ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షలు వర్తింపు
- రేపు వేములవాడలో ఎక్స్‌గ్రేషియా అందించనున్న సీఎం
- మేనిఫెస్టో హామీ మేరకు ఇప్పటికే జీవో నం.205 జారీ

**హైదరాబాద్, నవంబర్ 18 :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. మేనిఫె స్టోలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించబోతున్నది. ఏ కారణంతో మరణించినా వర్తింపజేయనుంది. ఈ మేరకు గత సెప్టెంబర్ లో జీవో నంబర్ 205 ఇచ్చిన ప్రభుత్వం, రేపు (బుధవారం) ఎక్స్‌గ్రేషియా అందించనున్నది. ఈ నెల 20.న సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ పర్యటనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 17 మంది బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.85 లక్షలను కేటాయించింది. గల్ఫ్ కార్మి కులను ఆదుకోవాలన్న నిర్ణయంపై టీపీసీసీ

మిగతా 2 లో

## ఫార్మా కంపెనీలే ముఖ్యమా?



- ఫార్మాపై సీఎంకు ఎందుకంత ప్రేమ
- పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన
- బాధితులతో బీజేపీ నాయకులు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్

.. వివరాలు 3లో



## మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం

మా భూములను వదిలేయాలి.. మా భూములు ఇచ్చేది లేదు

- ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?
- భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు లగచర్ల బాధితుల ఫిర్యాదు

02



## అవును.. నేను గులామ్‌నే..

కేసీఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్ సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి కౌంటర్

03



03

## అంబులెన్స్‌కు దారినివ్వని వ్యక్తి 2.5 లక్షల జరిమానా



02

## ఆక్రమణలను కూల్చిన హైడ్రా



02

## హరీశ్‌రావు నా ఫోన్ ట్యాప్ చేశారు

డీజీపీ, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా

02

- అలా చెబితే.. పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కేటీఆర్ అనుచరుల పక్కా ప్లాన్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





## భీమా నీటి తరలింపు... పాలమూరుకు పెనుముప్పు

- అదనపు నీటి వనరులను సృష్టించడంలో కాంగ్రెస్ విఫలం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

03

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందేరం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన



.. వివరాలు 3లో

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

04



- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

2
మంగళవారం
19.11.2024
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# అంబులెన్స్‌కు దారినివ్వని వ్యక్తి 2.5 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ, నవంబర్ 18 :** రోడ్డుపై సైరన్ మోగిస్తూ అంబులెన్స్ వెళ్తుందంటే ఎవరో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని అర్థం. అందుకే అంబులెన్స్ సౌండ్ వినిపించగానే ఎంతటివారైనా సరే వెంటనే తమ వాహనాలను సైడ్‌కు తీసుకుంటారు. సినీ సెలబ్రిటీలైనా, రాజకీయ నేతలైనా.. చివరికి ప్రధాని, రాష్ట్రపతి అయినా సరే అంబులెన్స్ వెళ్లేందుకు దారి ఇస్తారు. అయితే, కొందరు ఆకతాయిలు ఇవేవీ పట్టించుకోరు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోగా.. అడ్డుగా వెళ్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు పోలీసులు షాక్ ఇచ్చారు. కారు నడిపిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా.. భారీ జరిమానా కూడా విధించారు. ఈ ఘటన కేరళలో నవంబర్ 7న చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని చలకుడిలోని పొన్నాని నుంచి త్రిస్సూర్ మెడికల్ కాలేజీకి అంబులెన్స్‌లో తీసుకెళ్తున్నారు. రోడ్డుపై అంబులెన్స్ వెళ్తుంటే అన్ని వాహనాలూ సైడ్‌కు వెళ్లాయి. అయితే, ఓ కారు మాత్రం అంబులెన్స్ ఎంతగా హారన్ కొడుతున్నా, కుయ్ కుయ్ అంటూ సౌండ్ చేస్తున్నా అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దాదాపు రెండు కిలోమీటర్ల వరకూ అంబులెన్స్ ఆ కారు వెనకాలే వెళ్లాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో కేరళ పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు చర్యలకు ఉపక్రమించారు. వీడియో ఆధారంగా ఆ కారు ఎవరిదో గుర్తించారు. నేరుగా ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి.. అంబులెన్స్‌కు దారి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో అతడు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు వ్యక్తికి షాక్ ఇచ్చారు. దాదాపు రూ.2.5 లక్షల భారీ జరిమానా విధించారు. అంతేకాదు అతడి లైసెన్స్ కూడా రద్దు చేశారు.

# 2025-26 నాటికి వందే భారత్ స్లీపర్ రైళ్లు



**న్యూఢిల్లీ, నవంబర్ 18 :** భారతీయ రైల్వేశాఖ ఎప్పటికప్పుడు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య దూసుకెళ్లనున్నాయి. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలోనే కొత్తగా వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం.. 2025-26 మధ్య నాటికి భారత్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. ప్రపంచస్థాయి సౌకర్యాలు, అత్యాధునిక డిజైన్‌తో తీర్చిదిద్దిన ఈ రైళ్లు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఓ నివేదిక ప్రకారం.. భారతీయ రైల్వే.. 2025-26 నాటికి పది వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. భారతదేశపు తొలి వందే భారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ తర్వాత 2025లో ప్రారంభించే అవకాశం ఉన్నది. చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 15 నుంచి రెండునెలల పాటు రైళ్ల ఆసిలేషన్ ట్రయల్స్‌తో పాటు ఇతర పరీక్షలు నిర్వహిస్తామని.. ఆ తర్వాత కమర్షియల్ సర్వీస్‌లోకి తీసుకువస్తామని తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు ప్రయాణీకుల భద్రత, సౌకర్యానికి ప్రాధాన్యతనిచ్చేలా రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఈ రైళ్లు ఆస్తెనిటిక్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారయ్యాయి. క్రాష్ బఫర్, ప్రత్యేకంగా రూపొందించిన కప్లర్‌ల వంటి అధునాతన భద్రతా పరికరాలతో అమర్చబడి ఉండనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులను సురక్షితంగా ఉండేలా సామర్థ్యం ఉంటుంది. ఈ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. 823 మంది ప్రయాణికులు ఈ రైలు ప్రయాణించేందుకు వీలుంటుంది. ఫస్ట్ క్లాస్ ఏసీ, సెకండ్ క్లాస్ ఏసీ, థర్డ్ క్లాస్ ఏసీ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. వందే భారత్ స్లీపర్ రైలు నడిచే మార్గాలను ఇంకా ఖరారు చేయలేదు. అయితే, న్యూఢిల్లీ %-% పూణే, న్యూఢిల్లీ %-% శ్రీనగర్ తదితర మార్గాల్లో నడిపేందుకు రైల్వేశాఖ ప్రయత్నాలు చేస్తున్నది.

# ఆక్రమణలను కూల్చిన హైడ్రా



**హైదరాబాద్, నవంబర్ 18 :** రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్‌పూర్ పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణలో రుణమాఫీ చేసి చూపించాం

మొదటి పేజీ తరువాయి

25 రోజుల్లో రూ.18 వేల కోట్లతో 23 లక్షల మంది రైతులకు రుణవిముక్తి కల్పించామన్నారు. కేంద్ర కమిటీ రాష్ట్రానికి వస్తే దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇస్తామన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో రైతులకు ఇచ్చిన అతి పెద్ద గ్యారెంటీ రుణమాఫీని అమలు చేశామన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతులు, పేదలు, నిరుద్యోగుల కోసం ఏమి చేయలేదని, ఇన్ని వైఫల్యాలు వారి వైపు ఉన్నప్పటికీ ప్రధాని మోదీ మా గ్యారెంటీల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. సన్న రకం వరిపై ఎంఎస్పీ మీద రూ.500 బోనసు రైతులకు ఇస్తున్నామన్నారు.

## మోదీకి సక్సెస్‌స్టోరీ ఉందా?

కాంగ్రెస్ గ్యారెంటీ అంటే భారతీయ ఝూటా పార్టీ గ్యారెంటీ, మోడీ గ్యారెంటీ కాదని సీఎం రేవంత్ విమర్శించారు. రాజకీయాల్లో నష్టం వచ్చినా ఇవిమర్శించ వేసే ప్రసక్తే లేదని, ఆరు నూరైనా హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. ప్రధాని మోడీకి ఈ 11 ఏండ్లలో ఎలాంటి సక్సెస్ స్టోరీ లేదని, మహారాష్ట్రలో కోవర్ట్ ఆపరేషన్ పాలిటిక్స్ నడిపారని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చౌహాన్ వారి పార్టీలకు సై వెన్నుపోటు పొడిచి మోడీకి గులాములుగా మారి ముంబైని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం వేళ పీఎం మోడీ విదేశీ పర్యటనకు వెళ్లడం ఈ ఎన్నికల్లో బీజేపీ ఓటమిని అంగీకరించిందని విమర్శించారు.

# 'గల్ఫ్ బాధిత' కుటుంబాలకు సర్కారు అండ

మొదటి పేజీ తరువాయి

ఎన్నారై సెల్ చైర్మన్, అంబాసిడర్ డా. బీఎం వినోద్ కుమార్, కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్ రెడ్డి,గుగ్గిళ్ల.రవిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సుమారు రెండు వేల మంది గల్ఫ్ కార్మికులు చనిపోయారన్నారు.

## పిల్లలకు గురుకులాల్లో సీట్లు

పొట్టకూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ మృత్యువాత పడుతున్న కార్మికుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి కుటుంబాలకు స్వాంతన కలిగించనున్నది. కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన డిసెంబర్ 7, 2023 నాటి నుంచి గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్ష పరిహారం ఇవ్వనున్నారు. అలాగే గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలు, సవాళ్లు తదితర అంశాలపై అధ్యయనానికి సలహా కమిటీ ఏర్పాటు, ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి నిర్వహించనున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో సీట్ల కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించింది.

## రేపు వేములవాడలో సీఎం పర్యటన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వేములవాడలో పర్యటించనున్నారు. రాజన్న దర్శనం చేసుకుని అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, ఇరిగేషన్‌కు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించనున్నారు. గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సీఎం రూ.5 లక్షల చొప్పున పరిహారం చెక్కులను అందజేయనున్నారు. సీఎం సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు.

## వేములవాడ ప్రజలపై వరాల జల్లు

ముఖ్యమంత్రి స్వామి వారిని దర్శించుకుని వేములవాడ పట్టణాభివృద్ధికి వరాల జల్లు కురిపించనున్నారు. బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి కోసం రూ.127.65 కోట్లు మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు గాను రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు, మూలవాగు బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారు. అలాగే కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు.

# మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా

- అలా చెబితే.. పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కేటీఆర్ అనుచరుల పక్కా ప్లాన్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 18 :** మూసీ పునరుజ్జీవంపై బీఆర్ఎస్ రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చి చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్దరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం డ్రామాలు ఆడుతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బీఆర్ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు. ఓఆర్ఆర్ వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లై ఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి. కేంద్రమంత్రిగా సింగరేణి గురించి ఎందుకు ఆలోచించటం లేదు? మణిపూర్ ఘర్షణల గురించి ఈ కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడరని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

# అదృశ్యమైన యువతి శవం లభ్యం

**హైదరాబాద్,నవంబర్18 :** నగరంలోని మియాపూర్‌లో అదృశ్యమైన అమ్మాయి(17) మృతదేహం లభ్యమైంది. తుక్కుగూడలోని ప్లాస్టిక్ పరిశ్రమ వద్ద మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ నెల 10న అమ్మాయి కనిపించడం లేదంటూ ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సోమవారం మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలికి ఉప్పుగూడకు చెందిన ఓ యువకుడితో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆ యువకుడే హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

# మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం

- మా భూములను వదిలేయాలి.. మా భూములు ఇచ్చేది లేదు
- ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?
- భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు లగచర్ల బాధితుల ఫిర్యాదు



**న్యూఢిల్లీ,నవంబర్18 :** తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని.. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని చెప్పారు. తమ ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారని%ూ% ఎనిమిది రోజులుగా తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికామని.. 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమమా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే తమను బెదిరించి పంపించారని చెప్పారు.

## సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది

### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్, నవంబర్ 18 :** సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబుతూనే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

# ఫార్మా కంపెనీలే ముఖ్యమా?

- ఫార్మాపై సీఎంకు ఎందుకంత ప్రేమ
- పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన
- బాధితులతో బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్



**హైదరాబాద్, నవంబర్ 18 :** ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు నా ఫోన్ ట్యాప్ చేశారు

## డీజీపీ, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు



**హైదరాబాద్, నవంబర్ 18 :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌పై గతంలో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్‌రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసిపి ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్.. కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారన్నారు. అప్పటి టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని... లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారన్నారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, మేము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ అప్పటి ట్రాన్స్‌పోర్టు డిసిపి రాధా కిషన్ రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు. కాగా ఫోన్ టాపింగ్ కేసులో రాధాకృష్ణన్ రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరగనుంది. ఇప్పటికే రెండు సార్లు బెయిల్ పిటిషన్ నాంపల్లి కోర్టు కొట్టివేసింది. భుజంగరావు, రాధాకృష్ణన్ రావులు ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. కాగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ నేతృత్వంలోని బృందం ఆయనను విచారించింది. విచారణ సాంతం మాజీ అదనపు ఎస్పీ తిరుపతన్న కాల్ లిస్ట్ చుట్టూ తిరిగింది. "మీరు తిరుపతన్న మొబైల్ ఫోన్‌కు రెండు ఫోన్ నంబర్లు పంపించారు. వాటిని ఎందుకు పంపారు.." అని ప్రశ్నించినట్లు తెలిసింది. రెండు గంటల పాటు విచారణ కొనసాగింది. కాగా.. ఈ కేసులో ఇటీవలే మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.. లింగయ్య ఇచ్చిన రెండు నంబర్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు మదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ ఫోన్లను తిరుపతన్న ట్యాప్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. పోలీసులు లింగయ్యను మరోమారు విచారించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు, ఓ పారిశ్రామికవేత్తను పోలీసులు విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు నమోదైన తర్వాత.. ఎఫ్ఎస్ఎల్ నివేదిక రావడంతో.. అధికారులు తిరుపతన్న కాల్‌డేటా ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసి.. ఆ తర్వాతే భారత్‌కు వచ్చే యోచనలో ఉన్నట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌కు ఇజ్రాయెల్ నుంచి ప్రత్యేక పరికరం (షార్ట్ రేంజ్ బగ్) తెప్పించిన రవిపాల్‌ను మరోసారి విచారించేందుకు దర్యాప్తు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# అవును.. నేను గులామ్‌నే..

- కేసీఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్
- సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి కౌంటర్



**హైదరాబాద్, నవంబర్ 18 :** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి గుజరాతీలకు గులామ్‌లా మారాడంటూ సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్ చేశారు. తాజాగా, ఆయన చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ తనను గుజరాత్ గులామ్ అంటూ విమర్శిస్తున్నారని.. తాను భారతీయులకు మాత్రమే గులామ్‌నని కిషన్‌రెడ్డి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ , మహాత్మా గాంధీ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన గుజరాత్‌కు తాను గులామ్‌నేనని అన్నారు. ఇటలీకీ, నకిలీ గాంధీ కుటుంబానికి తాను గులామ్ కాదని కౌంటర్ ఇచ్చారు. అదానీ పేరు చెప్పి (బీజేపీ)ని విమర్శిస్తున్నారని.. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం (అదానీ)తో రేవంత్ చర్చలు జరపలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర సమస్యల మీద తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా వ్యక్తిగత వివమర్శలకు దిగడం సరికాదని కిషన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో నైతిక విలవదిలేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లమేర అప్పులు చేస్తే...రేవంత్ రెడ్డి ఏకంగా అప్పుల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. పింఛన్లు పెంచుతామన్నారు.. ఒక్క రూపాయి పెంచలేదు, కొత్త పింఛన్లు ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. హామీలన్నీ ఆయన గాలికొదిలేశారు. పైగా మహారాష్ట్రలో నిర్వహిస్తున్న ప్రచారంలో తెలంగాణ సస్యశ్యామలం అయిందంటూ మాట్లాడుతున్నారు. ఇంతకంటే అబద్ధాలు ఉంటాయా? కాంగ్రెస్, భారాస తమ వైఫల్యాలు కప్పిపుచ్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నెల 22న దిల్లీలో జరగనున్న పార్టీ సంస్థాగత సమావేశాల్లో మండల, జిల్లా ఎన్నికల తేదీలు వస్తాయి. తెలంగాణలో పనిచేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గ్రహించాలన్నారు..



# కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

**జనవరిలో పదవుల పందేరం**

**స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి**

**కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన**

**సంగారెడ్డి, నవంబర్ 18 :** కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని.. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ అరెస్ట్**

**పోలీసులు తీరును ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్, నవంబర్ 18 :** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కొణతం దిలీప్‌ను సోమవారం సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిజిటల్ మీడియా హెడ్‌గా కొణతం దిలీప్ వ్యవహరించారు. అయితే గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్.. ఆ పదవి నుంచి తప్పుకున్నారు. నాటి నుంచి రేవంత్ సర్కారే లక్ష్యంగా ఆయన సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రా రంగంలోకి దిగడంతోపాటు లగచర్ల ఘటనలపై దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఆ క్రమంలో చర్యలు చేపట్టింది. ఇలాంటి పోస్టులు పెట్టిన.. పెడుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్‌ను అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీలో కొణతం దిలీప్ సోషల్ మీడియా హెడ్‌గా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. మరోవైపు కొణతం దిలీప్ అరెస్ట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. కక్షపూరిత, ప్రతీకార చర్యలు మానుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ.. అప్రజాస్వామికంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు కొణతం దిలీప్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు స్పందించారు.

# భీమా నీటి తరలింపు... పాలమూరు కు పెనుముప్పు

**- అదనపు నీటి వనరులను సృష్టించడంలో కాంగ్రెస్ విఫలం**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వారధి న్యూస్, వనపర్తి :** కొడంగల్ ఫార్మాక్లస్టర్ కోసం భీమా నది నుంచి ఏడు టీఎంసీల నీటిని తరలించాలన్న ప్రతిపాదనపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల దేవరకద్ర, వనపర్తి, మక్తల్, కొల్లాపూర్ ప్రాంత రైతులు సాగు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కొత్త నీటి వనరులు కల్పించకుండా, క్రిష్ణా నది పై ఆధారపడటం అనాలోచిత చర్య అని ఆయన విమర్శించారు. గతంలో ముచ్చర్ల వద్ద ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను వదిలిపెట్టి, అనవసరంగా కొడంగల్‌లో ప్రాజెక్టు పెట్టడం రైతుల హక్కులను నాశనం చేయడమేనని సింగిరెడ్డి ఆరోపించారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నా, పోలీసు బలప్రయోగంతో భూములను సేకరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. అదనపు నీటి వనరులను సృష్టించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం దారుణమని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా నదులపై ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్లే తెలంగాణ నీటి పరంగా స్వయం సమృద్ధి సాధించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ నిర్ణయాలు దక్షిణ తెలంగాణ రైతాంగానికి పెనుముప్పు కలిగించవచ్చని హెచ్చరిస్తూ, ప్రజలు దీని పై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

# హామీల అమలులో రేవంత్‌రెడ్డి డకౌట్ : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 18 :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పేదోళ్ల ఇండ్లు కూలగొట్టడమే రేవంత్ హిట్ వికెట్ అని పేర్కొన్నారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గెలిచిన టీం కాదు, ఓడిపోయిన టీం కూడా బాగా ఆడారు. గెలుపోటములు చాలా సహజం. భవిష్యత్తులో గెలుపు కోసం పోరాటం చేయాలి. ఆరు గ్యారెంటీలు బంద్ పెట్టి మూసీ దుకాణం మొదలు పెట్టిండు రేవంత్ రెడ్డి. 31 ఎస్టీపీలు, రూ. 3800 కోట్లతో మూసీ అభివృద్ధిని కేసీఆర్ ప్రారంభించాడు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను రూ. 1100 కోట్లతో మూసీలో పోయాలని ప్లాన్ చేశారు. మూసీ శుద్ధి చేయాలంటే గోదావరి నీళ్లు తేవాలి. అంతేగాని గరీబోళ్ల ఇల్లు కూలగొట్టడం కాదు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అంటే బీఆర్ఎస్ ఊరుకోదు అని హరీశ్‌రావు హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అన్నడు మోసం చేసిండు. పింఛన్లు, విద్య భరోసా కార్డు, ఉద్యోగాలు ఏవీ లేవు. ఇప్పటి వరకు ఒక్క విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్స్ డబ్బులు ఇవ్వలేదు. డిగ్రీ పాస్ అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రతి సంవత్సరం రూ. 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఏడాది అవుతున్నది ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు రేవంత్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్



**న్యూఢిల్లీ, నవంబర్ 18 :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ కీలక నేతగా వ్యవహరించిన అశోక్ గెహ్లాట్ నిన్న ఆప్‌కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన బీజేపీలో చేరారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంలో కైలాశ్ గెహ్లాట్ రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే, ఆదివారం ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ముఖ్యమంత్రి ఆతిశీ ఆమోదించారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇక రాజీనామా అనంతరం ఆయన బీజేపీలో చేరుతారంటూ వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇవాళ కమలం పార్టీలో చేరారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. కాగా, రాజీనామా సందర్భంగా ఆప్ ప్రభుత్వంపై కైలాశ్ గెహ్లాట్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి హామీలు ఇస్తోందన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేయాల్సిన పార్టీ సొంత రాజకీయ అజెండా కోసం పాకులాడుతున్నదని ఆరోపించారు. తాజా పరిణామంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

# 'ఏడుపాయల' రూపురేఖ మారేనా?

- కొత్త ప్రభుత్వం పైనే కోటి ఆశలు
- టెంపుల్ టూరిజం డెవలప్మెంట్ కు చర్యలు
- ఆశగా ఎదురు చూస్తున్న భక్తులు పర్యాటకులు

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. పర్యాటక కేంద్రమైన ఏడుపాయల అభివృద్ధికి అడుగులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టెంపుల్ టూరిజం డెవలప్మెంట్ కు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఇటీవల అధికారులను ఆదేశించిన విషయం విధితమే. అలాగే ఎండోమెంట్ మంత్రిగా కొండ సురేఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉండడంతో ఆశలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే రోహిత్ రావు సైతం ఏడుపాయల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధి నాగ్సాన్పల్లి సమీపంలో మంజీరా నది ఏడుపాయల మధ్య ఉన్న వన దుర్గ మాత ఆలయం రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతోంది. సమీపంలోనే వనదుర్గ ప్రాజెక్ట్ (ఘనపూర్ ఆనకట్టు)ఉండడం. మంజీరా ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తుండడంతో పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందింది. ఏడాది పొడవునా తెలంగాణలో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు పర్యటకులు, పెద్ద సంఖ్యలో అక్కడికి తరలి వస్తున్నారు. ప్రతి ఆదివారం 10 నుంచి 20వేల మంది భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నారు. ఇక ఏటా మాఘమాస సందర్భంగా దాదాపు లక్షమంది. మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతరకు ఎనిమిది లక్షల మంది భక్తులు తరలివస్తారు.

- వారధి న్యూస్, మెదక్ బ్యూరో





### ఆదాయం ఫుల్... వసతులు నిల్

కొబ్బరికాయలు. విక్రయం ఒడిబియ్యం సేకరణ టెండర్లు. లడ్డు. విక్రయం ప్రత్యేక దర్శనం టికెట్లు. వాహన పూజ హుండీలో భక్తులు సమర్పించే కానుకలు ద్వారా ఏడుపాయల ఆలయానికి ఏటా సుమారు రూ. 6 నుంచి రూ. 8 కోట్ల ఆదాయం సమకూరుతోంది. అంతేగాక ఏటా శివరాత్రి జాతర నిర్వహణకు ప్రభుత్వం రూ. కోటి నుంచి రూ. రెండు కోట్ల వరకు నిధులుమంజూరు చేస్తోంది. అయితే రూ. కోట్లలో ఆదాయం వస్తున్న భక్తుల సంఖ్యను అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం లేదు. దాతలు నిర్మించిన సత్రాలు షెడ్లు 50 వరకు ఉండగా ఆదివారం ఇతర సెలవు రోజుల్లో భక్తులు బాస చేసేందుకు. ఫంక్షన్స్ నిర్వహించేందుకు సరిపోవడం లేదు. కాళీ ప్రదేశాల్లో కిరాయిటెంట్లు వేసుకొని ఉండాల్సి వస్తుంది

### సత్వరం చేయాల్సిన పనులు

ఏడుపాయల్లో బస చేసేందుకు సత్రాలు. శుభకార్యాలు నిర్వహించేందుకు విశాలమైన షెడ్లు. పర్మనెంట్ టాయిలెట్లు. స్నాన ఘట్టాలు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదులు. డ్రైనేజీ సిస్టం. తాగునీటి వసతి. పార్కింగ్ ఏరియా తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ప్రభుత్వం తగినవన్నీ నిధులు మంజూరు చేస్తేనే ఇలాంటి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది.

### అమలుకు నోచుకోని హామీ

జిల్లాలోని వనదుర్గా ప్రాజెక్టు. ఏడుపాయల ఆలయ ప్రాంగణాన్ని అన్ని హంగులతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు రూ. 1. 500 కోట్లుమంజూరు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది అందులో భాగంగా ముందుగా రూ. 100 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన నిధులు మాత్రం రాలేదు.



## జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రారంభం

**వారధి న్యూస్, ఆత్మకూరు:** ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో సోమవారం ఉదయం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రారంభమైనది. ఈ గ్రామంలో సందర్భంగా ముందుగా గుర్తించిన కుటుంబ సభ్యుల వివరాలు ఇటి కార్యక్రమంలో ఆరోగ్య పరిశీలకులు నిశాంత్, సందీప్ , సుమతి, శాంతి,ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఏఎన్ఎం జయంతి ,ఆశ వర్కర్ నరసమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**వారధి న్యూస్, ఆత్మకూరు :** పట్టణంలో సోమవారం సాయంత్రం బస్టాండ్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలను అడిగితే చెప్పవద్దు. వాట్సప్ గ్రూపులలో వచ్చే ఏపీకే ఫైల్స్ ని మన ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దు. మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే నమ్మవద్దు. మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దు. మీ పేరు పై పార్సిల్ వచ్చింది అని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసిన లేదా డబ్బులు పంపమని బెదిరించిన నమ్మవద్దు, ఎవరికి డబ్బులు పంపవద్దు. మీకు వాట్సాప్ లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులము మీరు సైబర్ క్రైమ్ చేశారు మీ పై సైబర్ కేసు నమోదు చేస్తున్నాము అంటే నమ్మవద్ద ని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**వారధి న్యూస్, ఆత్మకూర్ :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామానికి చెందిన పవన్ కుమార్ తండ్రి శంకర్ రెడ్డి కు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ద్వారా మంజూరైన రూ. 9000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది. అట్టి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు సోమవారం రోజు స్థానిక ఏం పి డి ఓ కార్యాలయ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు,గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, ఆత్మకూరు మండలం మాజీ మండల అధ్యక్షులు రహమతుల కాంగ్రెస్ పార్టీ నాయకులు గజేంద్ర రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




## యాంటి ర్యాగింగ్ అవగాహన కల్పించిన ఎస్పీ జానకి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులకు యాంటి ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, దాని పర్యవసానాలు, బాధితులకు అందుబాటులో ఉన్న రక్షణ మార్గాలు గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందనీ ఈ సందర్భగా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూర్యాగింగ్ వల్ల విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం ఎలా ప్రభావితమవుతుందో వివరించారు. ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు. ర్యాగింగ్ అనేది కఠినమైన నేరంగా పరిగణించబడుతుంది. బాధితులు న్యాయ సహాయం పొందేందుకు పోలీసు శాఖ, విద్యాసంస్థలు అందుబాటులో ఉ ంటాయని చెప్పారు. ర్యాగింగ్ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు గురయినప్పుడు వెంటనే ప్రిన్సిపాల్ లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలని, పోలీసు హెల్ప్‌లైన్ లేదా మహిళా హెల్ప్‌లైన్ నంబర్లను ఉ పయోగించాలని, రహస్యంగా తమ సమస్యను వెల్లడించడానికి పోలీసులు అందించిన మాధ్యమాలను వినియోగించు కోవాలని తెలిపారు. కళాశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, యాంటి ర్యాగింగ్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ఒకరిపై మరొకరు స్నేహ పూర్వకంగా ఉండాలని చెప్పారు. అనంతరం యాంటి ర్యాగింగ్ పోస్టర్లను కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, డి.ఎస్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రామా దేవి, అధ్యాపకులు, రూరల్ సీఐ గాంధీ, మరియు ఇతర పోలీసులు అధికారులు పాల్గొన్నారు.







# అధ్వానంగా పంచతత్వ పార్క్!

- తాగుబోతుల గడ్డగా మారిన వైనం
- నడవలేకుండా ఉన్న వాకింగ్ ట్రాక్
- చుట్టూ అపరిశుభ్రత బురదమయం
- పట్టించుకోని మున్సిపాలిటీ

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** గత పాలకుల హాయంలో ఏర్పాటైన ఈ పార్క్ అద్వాన స్థితిలో దర్శనమిస్తుంది. లక్షలు ఖర్చు చేసి ప్రజల ఆహ్లాదం కొరకు ఏర్పాటైన పార్కు సమస్యలకు నిలయంగా మారింది. పార్కు స్థితిగతులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పరిస్థితి నెలకొంది. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రైటర్ బస్తి ప్రాంతంలో ఉన్న మున్సిపల్ పంచతంత్ర పార్క్ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించలేక పోతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పంచతంత్ర పార్క్ కొన్ని నెలలపాటే సందర్శకులతో కళకళలాడింది. రాను రాను ఈ పార్కు ఆనవాళ్లే కనుమరుగవుతున్నాయి తప్ప అభివృద్ధిలో మాత్రం ముందు లేదని ప్రజల నుంచి ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. వాకింగ్ ట్రాక్ అధ్వారంగా మారి బురదమయంగా నిలిచింది. మొక్కలకు నీరు లేక ఎండిపోతున్నాయి. చిన్నపిల్లలు ఆడుకునే ఆటల సామాగ్రి సైతం శిథిలావస్థకు చేరి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. వ్యాయామానికి సంబంధించిన పరికరాలు కూడా ఎక్కడికి అక్కడికి ఊడిపోయి కనిపిస్తున్నాయి. పార్కు నిర్వాణపై మున్సిపల్ శాఖ దృష్టి పెట్టకపోవడం వల్లనే అనతి కాలములోనే పచ్చని అందాలు మసకబారినట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మొక్కల నిల్వకోసమేనా పార్కు..?**

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన పంచ తత్వ పార్క్ సందర్శకులకు ఉ పయోగపడటం లేదు. ప్రస్తుతం ఈ పార్కు మొక్కల నిల్వల కోసమే ఏర్పాటు చేసినట్లుగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కు అందాలను సంరక్షించాల్సిన మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అందులో మొక్కలను స్టోరేజ్ చేయడం ఏమిటంటే పలువురు ప్రశ్నిస్తున్నారు. స్టోరేజ్ చేసిన మొక్కలను కూడా మున్సిపాలిటీ వారు సంరక్షించలేకపోతున్నారు. ప్రస్తుతం పార్కులో ఉన్న మొక్కలు ఎండిపోయి డీలపడి ఎండిపోతున్నాయి. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ విభాగానికి చీమకుట్టినట్లు కూడా




లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఏది ఏమైనా ప్రజల కోసం ఏర్పాటుచేసిన మున్సిపల్ పంచతత్వ పార్క్ అధ్వానంగా మారి మొక్కల నిలువల కేంద్రంగా మారిందని పలువురు నుంచి విమర్శలు వెల్లువెత్తుతుండడం గమనార్హం.

**తాగుబోతులకు అడ్డాగా పార్క్..**

తెలియని వారు పంచతత్వ పార్కులో అడుగుపెడితే బీరు సీసాలు మందు బాటిల్ కనిపించడం తప్ప ఆహ్లాదకర వాతావరణం కనిపించని దుస్థితి నెలకొంది. మందు బాటిలను చూసిన సందర్శకులు ఈ పార్కు తాగుబోతుల వారికి అడ్డగా మారినట్లుగా ఉ ందని చర్చించుకోవడం గమనార్హం. శీతాకాలం ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధ్వానంగా మారిన మున్సిపల్ పంచ తత్వ పార్క్ మళ్లీ సందర్శకులతో కళకళలాడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## సింగరేణి సెక్యూరిటీ విభాగంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

- జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సి.హెచ్.లక్ష్మినారాయణ

వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి: సింగరేణి కార్పొరేట్ ఏరియా ఎస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్లో 78వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పున:శ్చరణ శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) సి. హెచ్. లక్ష్మినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శిక్షణ అనేది ప్రతి సెక్యూరిటీ సిబ్బంది మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు అవసరమని అయితే ఏరియాలలో శిక్షణపై కొంత విముఖత చూపడం వలన ట్రైనింగ్ హాజరు శాతం పడిపోతున్నదని శిక్షణ ద్వారా సెక్యూరిటీ విభాగములో రూపొందుతున్న నూతన అంశాలను తెలుసుకొని, సమర్థవంతంగా తమ విధి నిర్వహణ చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అన్ని గనులు ఓపెన్ కాస్టులు, డిపార్టుమెంట్లపై ముందు వరసలో ఉండి విధులు నిర్వహిస్తున్నామని ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ సమిష్టిగా కాలనీలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని మంచి ఆరోగ్యంగా ఉన్నపుడే మన విధులు సమర్థవంతంగా నిర్వహించగలమని తెలిపారు. రోజు శారీరక శ్రమ చేస్తూ మంచి ఆహార నియమాలు పాటిస్తూ అందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సింగరేణి తల్లికి మంచి పేరు తీసుకువస్తూ మనం సైతం మంచి పేరు తెచ్చుకోవాలని ఆధునిక విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని అన్ని డిపార్టుమెంట్లు గనులపైన ఆక్సెస్ కంట్రోల్ (రాకపోకల నిర్వహణ) కఠినంగా నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులను స్థలాలను కాపాడాలని ఆదేశించారు. ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రెండు వారాల శిక్షణా కాలంలో పిటి డ్రిల్ సెక్యూరిటీ ఆపరేషన్స్ పై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే తరగతులు నిర్వహించడం జరుగుతుందని మారుతున్న కాలాన్ని బట్టి సెక్యూరిటీ సిబ్బందికి యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఆధునిక విజ్ఞానాన్ని అందజేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఫిజికల్ సెక్యూరిటీ విధానాలు ఇండియన్ పీనల్ కోడ్ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పారిశ్రామిక చట్టాలు వ్యక్తిగత రక్షణ హక్కు నూతన సాంకేతిక ఆక్సెస్ కంట్రోల్ సిస్టమ్విధానాలు వెహికిల్ ట్రాకింగ్ సిస్టం కోల్ గ్రేడ్ ల గురించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది కాలంలో సాధించిన విజయాలు చేపట్టిన కార్యక్రమాలు వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లో కి తీసుకు వెళ్ళుటకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న వరంగల్ లో నిర్వహించు ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలకు జిల్లా నుండి మహిళా సంఘాల మహిళలను భాగస్వాములు చేయుటకు గాను చేయాల్సిన ఏర్పాటలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో ఎంపీడీవోలు, ఆర్టీసీ అధికారులు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19వ తేదీన వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజా పాలన విజయోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళలను తీసుకువెళ్లాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులను ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలకు హాజరు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. జిల్లా నుండి 12 బస్సుల్లో బస్సు కు 45 మంది చొప్పున 540 మంది మహిళలను కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. దూరంగా వున్న మండలాలకు బస్సులు ఉదయం ఏడు గంటలకు, మిగిలిన మండలాల బస్సులు ఎనిమిది గంటలకు మండల కేంద్రం నుండి బయలుదేరాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళలందరికీ ఐడీ కార్డులు అందించాలని అదేవిధంగా ప్రతి ఐడి కార్డు వెనకాల సంబంధిత ఏపిఎం ఫోన్ నెంబర్లు ఉండాలని అధికారులను సూచించారు. కార్యక్రమానికి హాజరైన మహిళలకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బస్సుల్లో మహిళలకు త్రాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని బస్సులు ఒకే రూట్లో వరంగల్ చేరుకునేలా రూట్ మ్యాప్ ను సిద్ధం చే య ా ల న్నా ర ు . బస్సులన్నిటికీ బ్యానర్లు సిద్ధం చేయాలి అన్నారు. మహిళలకు నర్సంపేటలో



మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దానికి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళల అందరి వివరాలు ఫోన్ నెంబర్లు నమోదు చేయాలన్నారు. అన్ని మండలాల్లోనే ఏపీఎంలు తమ పరిధిలోని ఉత్సాహవంతులైన మహిళా గ్రూపు సభ్యులను గుర్తించి ఈ కార్యక్రమానికి తీసుకురావాలని అన్నారు. మహిళలు కేవలం కార్యక్రమంలో పాల్గొనటం మాత్రమే కాకుండా అక్కడ వివిధ జిల్లాలు వారు ఏర్పాటుచేసిన స్టాల్ లను చూడడం ద్వారా మన జిల్లాలో కూడా ఆ ఆలోచనలు అభివృద్ధి చేసే అవకాశం ఉ ంటుందన్నారు. ఆర్టీసీ అధికారులను మహిళల తరలింపుకు అవసరమైన బస్సుల వివరాలు అందించాలని ఆదేశించారు. అన్ని మండలాల ఏపిఎంలు సీసీలు కార్యక్రమం అనంతరం మహిళలు ఎవరు మిగిలిపోకుండా అందరిని గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలుచేపట్టాలని ఆదేశించారు. మహిళలు గమ్యస్థానం చేరుకునేంతవరకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

## సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి

**వారధి న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సింగరేణిలో అండర్ గ్రౌండ్ ఓపెన్ కాస్ట లలో ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్నందున వృత్తిపరమైన జబ్బులతోపాటు ఇతర ప్రాణాంతకమైన డబ్బులుతో సతమతమవుతున్న కార్మికులకు సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావుతో కూడిన బృందం డైరెక్టర్(పా) వెంకటేశ్వర్ రెడ్డికి సోమవారం మెమోరండం అందించారు. కార్మికులు సరైన వైద్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరిన మేరకు డైరెక్టర్ స్పందిస్తూ కార్పొరేట్ హాస్పటల్ కు రిఫర్ చేసే సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో వైద్యం చేకూరే విధంగా వెంటనే సర్క్యులర్ జారీ చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి సంస్థ అనేక అవార్డులు పొందు తున్న కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సౌకర్యం అందించటంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నది కార్మికులకు వైద్య సౌకర్యం అందించడానికి ఈ వ్యవస్థను ప్రాక్షాలన చేయాల్సిన అవసరం ఉన్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కోరుతుందని నాయకులు పేర్కొన్నారు. సింగరేణి హాస్పిటల్స్ లో డాక్టర్లు, స్పెషలిస్టులు, సిబ్బంది సరిపడ లేనందువల్ల కార్మికులకు సరైన వైద్యం అందక తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. అలాగే సరేనా యంత్రాలు టెక్నీషియన్స్ లేకపోవటం వల్ల కూడా ఆర్థికంగా సింగరేణి ఎంతో నష్టపోతుందని వివరించారు. స్కానింగ్ మిషన్ కంపెనీలో లేకుండా ప్రైవేటు వారితో చేయించడం వల్ల ఒక్కొక్క



దానికి 5000 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది దాని అసలు ధర రు.1800 కానీ మధ్య దళారులు 3200 చొప్పున కొన్ని కోట్ల రూపాయలు కాల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు మందులు అందజేయడంలో కూడా నాణ్యత లేక సరియైన మందులు దొరకక డబ్బులు చెల్లించక అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెం గోదావరిఖనిలో పూర్తిస్థాయి వైద్యం అందించే పద్ధతిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌకర్యం కార్మికులకు అందించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. సింగరేణి ఉ ద్యోగులు తల్లిదండ్రుల పిల్లలకు రిఫరల్ ఇచ్చేటప్పుడు మైను మీద ఫోటో పెట్టి ఇద్దరు సాక్షుల సంతకంతో రమ్మంటున్నారని ఇది సరైన కాదన్నారు. ఆన్లైన్లో కుటుంబ సభ్యుల ఫోటోలతో సహా వివరాలు ఉంటాయి కాబట్టి డైరెక్టుగా పద్ధతిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొత్తగూడెం బ్రాంచ్ జి.రాజారావు యూనియన్ రాష్ట్ర నాయకులు సూరం ఐలయ్యతో పాటు ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## పోయిన ఫోన్ ఆపగించిన ఎస్సై

**వారధి న్యూస్ ,ఆత్మకూర్:** మండల పరిధిలోని కతెపల్లి గ్రామానికి చెందిన బైని శంకర్ తేదీ. 15.8.2024 న ఆత్మకూరు గ్రామం నుండి తన యొక్క మోటార్ సైకిల్ పై కొత్తకోట కు పోవుచుండగా మార్గమధ్యలో తన యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఈరోజు ఆత్మకూరు పోలీసులు సిఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ హైద్రాబాదు లో ట్రేస్ చేసి ఈరోజు సోమవారం అతనికి అప్పగించడం జరిగింది.

# సింగరేణిలో మిథనాల్ తయారీ ప్లాంట్

- దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్
- రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ
- కోల్ ఇండియా ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు
- ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం
- డిసెంబరు 31 నాటికి పూర్తి
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ(ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్)ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.



### పూర్తయిన సివిల్ నిర్మాణాలు...

కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి. సింగరేణి సౌజన్యంతో నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్ సైంటిఫిక్ రీసెర్చ్ బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

### మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను



ఎరువుల తయారీలో అక్రిలిక్ ప్లాస్టిక్ సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో ప్లైవుడ్ పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి. మారుతున్న కాలానుగుణంగా కొత్త కొత్త టెక్నాలజీతో సింగరేణి సంస్థ ముందుకు పోవడం హర్షించదగ్గ విషయమని కార్మిక వర్గం పేర్కొంటుంది.



## ఏటూరునాగారం ఐటీడీఏ పీఓకి వినతి అందించిన "నేతకాని" రాష్ట్ర నాయకులు

- నేతకాని కులాన్ని "ఏ" కేటగిరీలో చేర్చాలి
- నేతకాని రాష్ట్ర నాయకులు కావిరి చిన్నికృష్ణ రాష్ట్ర,గోగు మల్లయ్య

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి ,నవంబరు18 :** ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఉన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి తెలంగాణ నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కావిరి చిన్నికృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య ఆధ్వర్యంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో "నేతకాని"ల బతుకులు ధనీయంగా ఉన్నాయని నేతకానిలు ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు గోదావరికి ఇరువైపులా నీళ్లనే ఆధారంగా చేసుకుని గుడిసెలు నిర్మించుకొని అడవి ఉత్పత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నేతకాని వారు పూర్వం నుండి ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తూ వ్యవసాయ కూలీలుగా మారి పోడు కొట్టుకున్న భూములకు పట్టా లేక విద్యా ఉద్యోగ ఉపాధి లేక రోజు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి అందుకని తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారం మండలంలో వ్యాప్తంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఐటిడిఏ ఏర్పాటు చేయడమైనది ఆ పరిధిలో జీవిస్తున్న మా "నేతకాని"లకు పోడుగట్టుకున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని విద్య వైద్య ఉపాధి కల్పిస్తూ అన్ని ప్రభుత్వ రంగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గిరిజనులతో పాటు జీవిస్తున్నామని గిరిజన గూడాలతో పాటు మా గుడియాలు కూడా కలసి మెలిసి ఉంటున్నామని పూర్వం నుండి వారితోపాటే ఉండి కలిసిమెలిసి ఉంటున్నామని వారు మాట్లాడారు కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు దిగుండా నరసింహరావు ప్రధాన కార్యదర్శి కొండగుర్ల పోశయ్య యువజన నాయకులు కుమ్మరి చంద్రబాబు మాజీ ఎంపీటీసీ కావేరి సమ్మయ్య జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- టియుసిఐ వినతి

**వారధి న్యూస్, ఆత్మకూరు :** గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ నందు పి యు సి ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా కోశాధికారి రాజు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో వివిధ మండల కేంద్రాలు, గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి స్పెషల్ కార్యక్రమాలను గ్రామాలలో ముందు వరుసలో ఉండి స్పెషల్ కార్యక్రమాల్ని విజయవంతం చేయడంలో కార్మికులు పనిచేస్తున్నారు అలా పని చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్ కు గత మూడు నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి మండలంలో రెండు మూడు గ్రామాలకు రెగ్యులర్గా వస్తున్నాయి తప్ప మిగతా అన్ని గ్రామాల కార్మికుల పరిస్థితి ఇలాగే ఉంది కనీసం నెల 3 నెలలు 4 నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి మిగతా గ్రామాలకు సరైన సమయంలో వేతనాలు రావడం లేదు జీతాలు సకాలంలో చెల్లించాలని గ్రామ కార్యదర్శులని అడిగితే చెక్కులు రాసి పంపినాము రాకపోతే మా బాధ్యత కాదు మీరు పని చేస్తే చేయండి లేకపోతే లేదు అని కార్మికులను భయబంతులకు గురి చేస్తున్నారు. ఎంపీడీవో లను అనేకసార్లు కలిసిన ఫలితం లేదు కావున జిల్లా అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలను చెల్లించాలి. అలాగే కార్మికులు పని ప్రదేశాలలో రక్షణ కోసం వాళ్లకు శానిటేషన్ సామాగ్రి వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందమ్మ, జిల్లా నాయకులు పెంటయ్య , గంగమ్మ ,కురుమయ్య పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు దుర్మరణం

**వారధి న్యూస్, పాపన్నపేట :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం....మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బైండ్ల జశ్వంత్ (19) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం రాత్రి సమయంలో ఇదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు ఉమామహేశ్వర్ తో కలసి ద్విచక్ర వాహనంపై పాపన్నపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా యూసుఫ్ పేట గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కింద పడ్డారు.దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.అటుగా వస్తున్న



స్థానికులు గమనించి 108లో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి సమయంలో జశ్వంత్ మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు .ఉమామహేశ్వర్ ను మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించారు.మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.


## ప్రజల మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాం

- మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతోంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.1.70కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- మరో రూ.2.20 కోట్లతో పూర్తయిన పనులను ప్రారంభించిన కూనంనేని



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగూడెం పట్టణం మెరిసేలా..ఇక్కడి ప్రజలు మురిసేలా అభివృద్ధి చేసి మరింత స్ఫూర్తితో ముందుకు సాగుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16, 18, 21, 22వ వార్డులో రూ. 1.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న నిర్మాణం పనులకు శంకుస్థాపన, 17, 19వార్డుల్లో రూ. 2.20కోట్లతో పూర్తయిన నిర్మాణాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డుల్లో వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నామని ప్రజలకు గెలుపు ఫలాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. నిర్లక్ష్యానికి గురైన కొత్తగూడెం నియోజకవర్గాన్ని మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని విద్య వైద్యం విద్యుత్ రవాణా సౌకర్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రజలు దృష్టి సారించాలని అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని నాణ్యత లోపిస్తే చర్యలకు సిఫారసు చేస్తానని సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిప్యూటీ తహసీల్దార్ అంజద్ పాషా, డిఈ రవికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, విదుత్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, జి.కళ్యాణి, పి సత్యనారాయణాచారి, బండి నర్సింహా రావు, సత్యవతి, టి రాజ నళిని జయంతి, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, స్థానికులు, నాయకులు జి.నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, పల్లపోతు సాయి, బత్తుల నాగరాజు, పైడిపల్లి లక్ష్మీ, పోతు పురుషోత్తం, సత్యనారాయణ, ధన్రాజు, సర్వేశ్వర్ రావు, రాజేందర్, అమన్, ఇర్ఫాన్, జహీర్, అజయ్, సతీష్ తదితరములు పాల్గొన్నారు.

## కొత్తకోటలో మహా స్వచ్ఛంద రక్తదాన శిబిరము




**వారధి న్యూస్ ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాచాల యుగంధర్ గౌడ్ అభిమానుల ఆధ్వర్యంలో 19 నవంబర్ 2024 మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానమని రక్తదానం చేసే ప్రతి మనిషి దైవ సమానమని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన శుభ సందర్భంగా మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ రక్తదాన శిబిరంలో పట్టణ పరిసర గ్రామాల యువతి యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని ఇతరులకు ఆదర్శనీయులుగా నిలువాలని రక్తదానం చేయువారు 18 సంవత్సరాలు పైబడిన వారు 45 కేజీలు బరువు ఉండి ఆరోగ్యంగా ఉన్నవారు అర్హులని 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు గలవారు సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని రక్తహీనతతో బాధపడుతున్న వారికి తల సేమియా వ్యాధిగ్రస్తులకు గర్భిణీ మహిళలకు ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రక్తం చాలా అవసరమని ఇలాంటి బాధితుల కోసం యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదానం అంటే ఒక పుణ్య కార్యమని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిధి కేంద్రంలో సరైన రక్త నిల్వలు లేవన్న సమాచారం తెలుసుకున్న రాచాల యుగంధర్ గౌడ్ అభిమానులు తమ ప్రియతమ నేత జన్మదిన శుభ సందర్భంగా కొత్తకోట పట్టణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లాలో ప్రజా పాలనా విజయోత్సవాలు

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తైన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో శిల్పారామం లో మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆద్వర్యం లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై రూపొందించిన సంగీత,నాటక,నృత్య, స్కిట్ ను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ విజయేందిర బోయి అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై సమీక్షించారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శిల్పారామం లో వేదిక,సౌండ్ అండ్ లైటింగ్,కళాకారులకు బస,బోజన వసతి,కార్యక్రమం కు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ నెల19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింద న్నారు. ప్రతి రోజూ జిల్లాలో 3 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లు, ఏడాది కాలం లో అమలు చేసిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు మండలం లలో గ్రామాల్లో కళాకారులు పర్యటించే సమయంలో ఎం.పి.డి. ఓ.లు,ఎం.పి. ఓ లు,పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏర్పాట్లు చేయాలని జడ్.పి.సి. ఈ. ఓ ,డి.పి. ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.అర్. ఓ రవి కుమార్,జడ్.పి. సి.ఈ.ఓ వెంకట రెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,డి.పి.అర్. ఓ శ్రీనివాస్,డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని ఎన్.టి.అర్ కాలేజి,క్రీస్తు జ్యోతి విద్యాలయం లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి పలు సూచనలు చేశారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



## కాలం ముగిసిన మందులను విక్రయిస్తున్న గాయత్రి మెడికల్ షాప్

- **45 రకాల మందులను సీజ్ చేసిన డ్రగ్స్ అధికారులు**
- **అనుమతులు లేని అబార్షన్ కిట్టులు గుర్తించిన అధికారులు**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ సీతాఫల్ మండి చౌరస్తా గాయత్రి మెడికల్ షాప్ లో కాలం ముగిసిన మందులను విక్రయిస్తున్న 45 రకాల మందులను గుర్తించి సీజ్ చేసిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు. డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీల భాగంగా సికింద్రాబాద్ సీతాఫల్మండి గాయత్రి మెడికల్ షాపులలో తనిఖీలు చేయగా కాలం ముగిసిన 45 రకాల మందుల ను గుర్తించరు. ఈ మందుల విలువ దాదాపు రూ. 1. 25 లక్షలు ఉంటుందని తెలిపారు.
ఈ మొత్తం మందులను సీజ్ చేశామని తెలిపారు . కాలం ముగిసిన మందుల తో పాటు అనుమతులు లేని అబార్షన్ కిట్టులను గుర్తించి సీజ్ చేసిన అధికారులు. కాలం చెల్లిన మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఇలాంటి మందులను విక్రయిస్తున్న మెడికల్ షాపుల పై డ్రగ్ కంట్రోల్ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.



## ఎన్నికల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కల్పన పేర్కొనే విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు ఐఎఫ్ఎస్, జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి,రెవెన్యూఅదనపు కలెక్టర్ మోహన్ రావు,కలిసి స్వాగతం పలికారు. జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావు, సెక్రెటరీ సైదులు ఐఎఫ్.ఎస్.కలిసి స్థానిక సంస్థల్లో బి.సి రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి బహిరంగ చర్చను ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ చర్చలో చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, బీసీ కమిషన్, బీసీ సంఘాల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కల్పన పేర్కొనే విషయంపై వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రజాభి ప్రాయ సేకరణ లో బి.సి.లకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు బి.సి.సంఘాలు వినతులు అంద చేశారు.పద్మశాలి సంఘం,ఎరుకల సంఘం,.యాదవ సంఘం .మేధర,కుమ్మరి సంఘం, రజక సంఘం, నాయి బ్రాహ్మణ,విశ్వ కర్మ, తదితర సంఘాల నుండి సుమారు 70 వినతులు, సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. కమీషన్ కు అందిన సలహాలు, వినతులు, అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వంకు అందజేయడం జరుగుతుందన్నారు.
ఈ ప్రజాభి ప్రాయ సేకరణ లో బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు బిసి సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి జయప్రదం చేయండి

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్**



**వారిది న్యూస్ ఆత్మకూరు :** ఈ రోజు ఉదయం 09:30 గంటలకు ఆత్మకూర్ మండల కేంద్రంలో మన దేశ తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు తెలియజేయడానికి మండలకాంగ్రెస్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టౌన్ ముఖ్య నాయకులు, కిసాన్ సెల్ జిల్లా రైతు నాయకులు, , మైనారిటీ, బిసి, ఎస్సీ, ఎస్టి, సెల్,,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండలం, టౌన్, యుత్ నాయకులు, అధ్యక్షులు, నాయకులు, అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఒక ప్రకటనలు తెలిపారు

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **సర్వేపై ఎలాంటి అపోహలు వద్దు**
- **ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని మాజీ మంత్రి కాంగ్రెసు సీనియర్ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వేలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ఎన్యుమరేటర్లను వివరాలు ఆడిగి తేలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు నింపుతున్న దరఖాస్తులను జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వారి వివరాలు క్లుప్తంగా చెప్పాలని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. గడిచిన సంవత్సర కాలంలో ఉచిత బస్ ప్రయాణం తో పాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. కొంత మందికికొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదన్నారు. తొందరలోనే 2 లక్షల పైన ఉన్న రైతుల0దరికి రుణమాఫీ అవుతుందని జీవన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అందరికీ తెలిసిందే అయిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా 10 వేల కోట్లు వెచ్చించి 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. నిధుల కొరతతో కొన్ని పథకాల అమలులో జాప్యం జరుగుతుందని వాటిని రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని జీవన్ రెడ్డి తెలిపారు.

## హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి


- **కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి**
- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలనే డిమాండ్ తో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ వార్డు మధురబస్తీలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై బీఎస్పీ ఆధ్వర్యంలో గత 6 నెలలుగా చేస్తున్న పోరాట క్రమంలో భాగంగా ఇటీవల హైకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాయగా హైకోర్టు చీఫ్ జస్టిస్ అట్టి లేఖను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారికి సిఫార్సు చేయగా వారు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఈనెల 1వ తేదీన బిల్డింగ్ సీజ్ చేయనున్నట్లు నోటీసులు జారీ చేయగా అట్టి నోటీసుపై స్థల యజమాని హైకోర్టులో ఈనెల 5వ తేదీన రిట్ పిటిషన్ నెంబర్:31033/2024 దాఖలు చేశారని అట్టి పిటిషన్ పై హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్ ఈనెల 7తేదీన ఇచ్చిన తీర్పులో స్థల యజమాని 08-02-2024 న తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను 7రోజుల్లో సీజ్ చేయడం లేదా కూల్చివేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినా నేటికీ అట్టి ఆదేశాలను అమలు చేయలేదని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని హైకోర్టు ఆదేశాలను అమలు చేయని మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకొని అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు, వంగా రవిశంకర్, కవిత, దీపిక పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : జిల్లాలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం తన ఛాంబర్ లో జిల్లా అధికారులతో మలి దఫా సమీక్ష జరిపారు. మండ లాల వారీగా ఇప్పటి వరకు ఎన్ని నివాసాల సర్వే పూర్తయిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాలలో సర్వే చాలా ఆలస్యంగాకొనసాగు తుందని, సంబంధిత సూపర్ వైజర్లు సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయించేలా చూడాలన్నారు. సర్వే పూర్తయిన తర్వాత వివరాలతో కూడిన సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యా లయాల్లో పెట్టెలలో భద్రపర చాలని సూచించారు. అన్ని ఎంపీడీవో కార్యాలయాలకు కొత్తగా పెట్టెలను పంపించడం జరుగుతుందని ఆమె తెలిపా రు. అన్ని వివరాలతో నింపిన ఆ ఫారాల డాటాను కంప్యూ టర్లలో ఎంట్రీ చేయడానికి ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఈడీఎం విజయ్ కి సూచించారు. సర్వే పూర్తయి న మండలాలలో డాటా ఎంట్రీ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై ఈడీఎం స్పందిస్తూ జిల్లాలో వంద శాతం సర్వే పూ-ర్తయిన తర్వాతనే డాటా ఎంట్రీ చేయించాల్సి ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ములు గు, నల్గొండ జిల్లాలలో రెండు రోజులలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయ్యే అవకాశం ఉందని, డాటా ఎంట్రీ విషయంలో ఆయా జిల్లాల అధికారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తీసుకొని మిగతా జిల్లాలలో డాటా ఎంట్రీ ప్రక్రియ ను ప్రారంభిం చుకోవాల్సి ఉంటుందనే అభిప్రాయాన్ని ఈడీఎం వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ మన జిల్లాలో సర్వే పూర్తికావడానికి ఇంకా సమ యం పడుతుందని, అంత వరకు రెండేసి మండలాల చొప్పున కంప్యూటర్ ఆపరే టర్లకు జిల్లా కేంద్రానికి సమీ పంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి శిక్షణ కేంద్రంలో రెండు మండలా చొప్పున కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షే మ శాఖ వసతి గృహాలలో అందుబాటులో ఉన్న ల్యాబ్ ట్యాప్ లను డాటా ఎంట్రీ కి వినియోగించుకోవాలని ఆమె తెలిపారు కాగా అంతకు ముందు డాటా ఎంట్రీ కోసం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బిఈడి కళాశాల, కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ను పరిశీలించే అంశమై కలెక్టర్ అధికారులతో చర్చించారు. జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి చేయిం చాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమీక్షలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**వారధి న్యూస్‌బి ఆత్మకూర్ :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం బాల కిష్టాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమనికి వచ్చే భక్తులు తేదీ 20-11-24 నాడు ఉదయం 10 గంటలకు సీతారాములు లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ఉంటుందని ఉంటుందని గాడి లక్ష్మీనారాయణ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు తెలిపారు అనంతరం అన్న ప్రసాదాలు అందజేయబడుతుందనీ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

- **రాష్ట్ర మంత్రి సీతక్క**

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా తాడ్వాయి మండల మేడారం లో ప్రపంచ మేధావి, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగపేట మండల కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాణం రోజు అనగా నవంబర్ 26 రోజునా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబెడ్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి.. మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, శ్రామికులు, కార్మికులు, కర్శకులు, అన్ని పార్టీ ల రాజకీయ నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు,
అంబెడ్కర్ సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.




## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- **జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**వారధి న్యూస్,జగిత్యాల ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి ఎస్ లత ,గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో
అదనపు కలెక్టర్లు బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఓ రఘువరన్, జగిత్యాల,మెట్పల్లి, కోరుట్ల ఆర్డీవోలు మరియు వివిధ జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు సజావుగా జరగాలి


- **తాలు,తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దు.**
- **రైతు ఖాతాలోకే నేరుగా డబ్బులు జమ.**
- **వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్**

**వారధి న్యూస్, షాద్ నగర్ :** ఎలికట్ట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని నిర్వాహకులకు సూచించారు ఫరూక్ నగర్ వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్.మండల పరిధిలోని ఎలికట్ట గ్రామం సహకార శాఖ వారు నిర్వహిస్తున్నటువంటి ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ,,,ప్రభుత్వం వరి నాణ్యతల ప్రమాణాల ప్రకారం రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. సన్నరకం, దొడ్డురకం వరిధాన్యం సేకరణకు విడివిడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,తేమ శాతం - 17% మించకుండా ఉంటే, గ్రేడ్ రకానికి రూ. 2320/-, సాధారణ రకానికి 2300/- అదనంగా రూ.500/- ఇవ్వనున్నట్లు,వాటిని రైతు ఖాతాలో జమ చేయబడునని అన్నారు.ఆయా కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీక్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు .రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు చేర్చేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారి వెంట ఫాక్స్ సీఈఓ రఘునందన్, ఏఈవో తేజ్ కుమార్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్ల మున్సిపాలిటీని మళ్లీ బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది ఇటీవల చైర్ పర్సన్ పై అవినీతి ఆరోపణల రావడంతో సభ్యులు అవిశ్వాసం ప్రవేశపెట్టారు అవిశ్వాసం నెగ్గడంతో ఇవాళ ఎన్నిక నిర్వహించారు మొత్తం 27 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 26 మంది పార్టీ బలపరిచిన 14వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కోనేటి పుష్పలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కాగా కొత్త చైర్ పర్సన్ గా 14వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ కౌన్సిలర్ కోనేటి పుష్పాలత పేరును 26వ వార్డు కౌన్సిలర్ శశికిరణ్ ప్రతిపాదించగా 17 వా వాడు కౌన్సిలర్ చైతన్య బలపరిచింది ఎన్నికల్లో చైర్పర్సన్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ రావడంతో పోటీ లేకుండా ఎన్నిక ఏకగ్రీవం అయిందనీ తెలుపుతూ రిటర్నింగ్ అధికారి నవీన్ చైర్పర్సన్ కు ధ్రువీకరణ పత్రం అందజేశారు.



# సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

- **ప్రజావాణికి 39, దరఖాస్తులు**
- **జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు**

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మాట్లాడుతూ..... ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన మంది 39, దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను ఆయన అనుసరించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రెండవ రోజు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా పట్టణం లోని సైన్స్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష. పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫ రా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

# కేసు విచారణలో వ్యక్తికి జరిమానా, జైలు శిక్ష

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండల పోలీస్ స్టేషన్లో 2022 సంవత్సరంలో ఓ మహిళా ఫిర్యాదు పై నమోదైన కేసు విచారణలో వ్యక్తికి నాలుగు వేలు జరిమానా ఒక సంవత్సరం జైలు శిక్ష కొల్లాపూర్ కోర్టు ఒకటవ అదనపు న్యాయమూర్తి జోష్ణ గుంటి విధించినట్లు కొల్లాపూర్ ఏపీపి శిరీష వెల్లడించారు. కోడేరు మండల కేంద్రంలో 2022 సంవత్సరంలో తనపై ఒక వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని దుర్భాషలాడాడని కోడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి కేసు నమోదు చేశారు. దీనిపై కొల్లాపూర్ కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా సాక్షులను విచారించిన అనంతరం సోమవారం ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జోష్ణ గుంటి లింగయ్య అనే వ్యక్తికి ఐపిసి 354 సెక్షన్ ప్రకారం నాలుగు వేల జరిమానా ఒక సంవత్సరం జైలు శిక్ష తోపాటు సెక్షన్ 323 సెక్షన్ ప్రకారం ఒక వెయ్యి రూపాయలు జరిమానా శిక్ష విధించినట్లు ఏపీపీ శిరీష తెలిపారు.

# పర్యటక కేంద్రంగా మార్చేందుకు కలెక్టర్ కృషి



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని రేగుల గండి చెరువు ప్రాంతంలో పర్యాటక ప్రదేశంగా తీర్చి దిద్దేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నడుం బిగించారు. కార్యక్రమంలో భాగంగా చెరువులో సైకిలింగ్ బోట్లు, తెడ్డు సహాయంతో నడిచే బోట్లు ఏర్పాటు చేసి గుట్టల మధ్య నీటిలో ప్రయాణించేందుకు బోట్లు ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రం గా చేయాలనే ప్రణాళికను రూపొందించారు. మణుగూరు మండలం చినరావిగూడెం నుండి పర్ణశాల వరకు బోటు ప్రయాణం పర్యాటక రంగ అభివృద్ధి గురించి కార్యాచరణ గురించి కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్, రాఘవ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ యాదగిరి, ఎంపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో నిస్వార్ధ పాలన కరువైందన్న

# ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

- **అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నిజాయితీగా ఈ రాష్ట్ర ప్రభుత్వం**
- **ములుగు జిల్లా కలెక్టరుకు వినతి**



**(వారధి న్యూస్ ములుగు ప్రతినిధి ) :** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కి "విద్యా,వైద్యం,ఉపాధి, ఇల్లు, భూమి" అనే ఈ 5డిమాండ్ లను తెలంగాణ ప్రజలకు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిస్వార్ధ పాలన కరువైందని ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్ర ప్రజల తలరాత మార్చే నాయకులు ఇప్పటి వరకు ఎవరు రాలేదని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, ప్రజలు నూటికి 90% శాతం మంది ఉండగా ఒకే వర్గానికి చెందినవారు ఈ రాజ్యాన్ని చేతిలో పెట్టుకొని 90% శాతం మంది ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అందుకనే తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ సారథ్యంలో ధర్మ సమాజ్ పార్టీ పురుడు పోసుకుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజ్, జిల్లా నాయకులు.సురేష్. మహారాజ్. చరణ్ మహారాజ్. గణపతి మహారాజ్.కరుణాకర్ మహారాజ్. కిషోర్ మహారాజ్, రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్, మండలాధ్యక్షులు అన్వేష్ శేఖర్. జగన్. చిరంజీవిలో తదితరులు పాల్గొన్నారు.

## సస్పెండ్ అయిన ఎస్ఐ బాల వెంకటరమణపై

# ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** 2021సంవత్సరంలో కొల్లాపూర్ ఎస్సైగా కొనసాగిన జి బాల వెంకటరమణ ను పోలీసు ఉన్నతాధికారులు ఆదివారం సస్పెండ్ చేశారు. కొల్లాపూర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అతని నుండి అన్యాయం జరిగిందని పేర్కొంటూ బాధితులు పోలీసు ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదులపై ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు విచారణ జరిపి ఆదివారం చర్యలు తీసుకున్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు బాధితులు జర్నలిస్టు అవుట రాజశేఖర్ ప్రజాసంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ..... కొల్లాపూర్ ఎస్సై గా విధులు నిర్వహించిన జి బాల వెంకటరమణ అరాచకాల పై ప్రత్యేకంగా సిఐడి అధికారులు విచారణ చేసి సంబంధించిన రిపోర్టును తెలంగాణ డిజిపికి ఇచ్చారని వారి ఆదేశాల మేరకు మల్టిజోన్-2 ఐజి ఎస్సై బాల వెంకటరమణను సస్పెండ్ చేసినట్లు వారు తెలిపా రు. వాస్తవ కోణంలో విచారణ జరిపి సర్వీసు రిమూవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఐ బాల వెంకట రమణ చేతిలో అక్రమ కేసులకు, హత్యాయత్నాల కు, హింసలకు గురయ్యామని బాధితులు అవుట రాజశేఖర్ తెలిపారు. వాస్తవ కోణంలో విచారణ జరిపి ఎస్సై బాల వెంకటరమణను సస్పెండ్ చేసిన తెలంగాణ పోలీస్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వాస్తవ కోణంలో విచారణ జరిపి ఎస్సై బాల వెంకటరమణ పై, వారికి సహకరించిన వారిపై, తప్పుడు ఫిర్యాదు లు ఇచ్చిన వారిపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అవుట రాజశేఖర్ కోరారు. గత ప్రభుత్వంలో ఉన్నత స్థాయి అధికారుల వరకు ఫిర్యా దులు ఇచ్చిన న్యాయం జరగలేదన్నారు. ఎంతమంది బాధితుల పై అక్రమ కేసులు, తప్పుడు పిర్యాదు చేశారో వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీస్ శాఖ పెద్దలకు బాధితులు విజ్ఞప్తి చేశారు. నాటి నుండి నేటి వరకు బాధితుల పక్షాన నిలబడిన అనంతరం పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి బాధితులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు, ప్రిన్స్ బాలరాజు, చందు, మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రాందాస్ రెడ్డి, సత్యం, సందీప్, మొట్టె శివ కుమార్, చంద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు

- **కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించిన అధికారులు**
- **13478 అభ్యర్థులకు గాను 7166 మంది హాజరు, 53.17 హాజరు శాతం నమోదు**



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** గ్రూప్ 3 పరీక్షలు సోమవారంతో ముగిసింది. జిల్లా అధికారుల ప్రత్యేక పర్యవేక్షణలో గ్రూప్ త్రీ పరీక్షను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు ఒక పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుండి 5:30 వరకు రెండవ పరీక్ష, సోమవారం ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు మూడవ పరీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 సెంటర్లలో పరీక్ష నిర్వహించగా కొత్తగూడెంలో 26 సెంటర్లు, పాల్వంచలో 13 సెంటర్లు ఏర్పాటు చేసారు. మొత్తం 13478 మంది అభ్యర్థులకి గాను 7166 మంది హాజరయ్యారు, 6312 మంది గైర్హాజరయ్యారు. 53.17 హాజరు శాతం నమోదయింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ పరీక్షా సరళని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పలు సెంటర్లను తనిఖీ చేశారు. అభ్యర్థులని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రం లోనికి అనుమతించారు. బయోమెట్రిక్ విధానం ఉండడంతో అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అర్ధగంట ముందే చేరుకున్నారు. వైద్య పారిశుద్ధ్య విద్యుత్ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు సిబ్బంది అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం, పాల్వంచలకు ప్రత్యేక బస్సులు నడిపారు. అధికారులు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూయించారు. పోలీసు యంత్రాంగం పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. ప్రతి అభ్యర్థిని తనిఖీ చేసిన అనంతరం మాత్రమే లోపటికి అనుమతించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులకు సిబ్బందికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శిక్షణ అందించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనితో పరీక్షలు విజయవంతంగా ముగిశాయి.

# వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పోలీసులు నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆదివారం మైసమ్మ దేవాలయం దగ్గరికి వెళ్లి తిరిగి వస్తున్న వాహనదారుడు మద్యం తాగి ఉండడం గమనించన పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచగా ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే వ్యక్తికి ఒకరోజు పాటు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశిస్తూ శిక్ష విధించారు. మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తిని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కొల్లాపూర్ కోర్ట్ హాజరుపరచగా ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసు నమోదు అయిన ఈశ్వర్ అనే వ్యక్తికి ఈనెల 19వ తేదీ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించాలని న్యాయమూర్తి శిక్ష ఖరారు చేశారు.



# పురుగు మందుల షాపుల తనిఖీ

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** వాజేడు మండలం లోని శ్రీ రామ, శ్రీనివాస ట్రేడర్స్, శ్రీ లక్ష్మి మరియు పాక్స్ సొసైటీ, పెస్టిసైడ్ షాప్ ల ను జిల్లా వ్యవసాయ అధికారి తెజోవతి తనిఖీ చేశారు.తనిఖీ లో భాగముగా పురుగు మందుల, ఎరువుల స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్ లను ను పరిశీలించారు , మరియు రైతులు పురుగు మందుల బిల్లు తప్పక డీలర్ ను అడిగి తీసుకోవాలని ఆ బిల్లులను దాచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రం తనిఖీ

**జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** సోమవారం, గ్రూప్-3 పరీక్షల రెండవ రోజు సందర్భంగా, జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ గాంధీ హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలు సజావుగా జరుగుతున్నాయా అని తనిఖీ చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను ఆమె సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు చేయడం ద్వారా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించబడుతున్నాయి అని పరిశీలించారు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ తాండ గ్రామపంచాయితీలో సభవత్ భద్రు నాయక్(60) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్, నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ నర్సింహా నాయక్, బాబ్య నాయక్, బాల్ కోటి నాయక్, బాబు, మరియు గ్రామ పెద్దలు హిర్య నాయక్, వెంకటేష్ నాయక్, బాలు నాయక్ తండా వాస్తవ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పూటలు అన్నమే తింటున్నారా?



ప్రతిరోజూ అన్నం తినడం కామన్. చాలా మంది తినరు. కానీ ప్రతిసారి తినడం కూడా మంచిది కాదట. కొన్ని సందర్భాల్లో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొంతమంది రోజుకు మూడు పూటలా అన్నం మాత్రమే తింటారు. టిఫిన్, చపాతీ వంటివి తీసుకోరు. నిజానికి అన్నం ఎక్కువగా తినడం కూడా హానీకరమేనట. 60 సంవత్సరాలు పైబడిన వారు అన్నం తినవద్దు. ల్కెట్ తీసుకుంటే రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయట. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, ఎక్కువగా అన్నం తినడం వల్ల కొంతమందిలో దీర్ఘకాలిక సమస్యలు వస్తున్నట్టు తేలిందట. మరి ఆ వ్యాధులు ఏంటో తెలుసుకుందామా? ఊబకాయం: ఎక్కువ అన్నం తినడం కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. ఇలా తినడం వల్ల కూడా సమస్యలు ఎదుర్కోవాలి. అన్నం ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్స్ విపరీతంగా పెరుగుతాయి. అలాగే శరీర బరువు పెరిగుతుంది. అంతేకాదు కొవ్వు శాతం రెట్టింపు అవుతుంది. ఇది ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే అవకాశం ఎక్కువ ఉంటుంది. మధుమేహం: అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువ ఉంటాయి. అందుకే వీటిని ఎక్కువ సార్లు తీసుకోవద్దు. లేదంటే శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగుతాయి. దీంతో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. అలాగే ఇప్పటికే మధుమేహంతో బాధపడే వారికి రక్తంలో చక్కెర స్థాయి పెరిగుతుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణ సమస్యలు: అన్నం ఎక్కువగా తింటున్నారా? మూడు పూటలు కూడా తింటున్నారా? అయితే మీకు జీర్ణ సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ఈ విషయం రీసెంట్ అధ్యయనాలు చెబుతున్నాయి. అజీర్ణం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందట. ఇప్పటికే అనేక రకాల పొట్ట సమస్యలతో బాధపడేవారు అన్నం తినకుండా ఉండటమే మంచిది.

# తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా?



తేనె, వెల్లుల్లి రెండు కూడా ఆరోగ్యానికి మంచివే. రోజూ వీటిని తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఎక్కువగా వాకింగ్, రన్నింగ్‌కి వెళ్లేవారు వాటర్‌తో కలిపి తేనేను తీసుకుంటారు.వెల్లుని వంటల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఈ వెల్లుల్లి లేకపోతే కొన్ని వంటల్లో టేస్ట్ కూడా రావు. ఈ రెండిరటిలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇవి గాయాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. అయితే వీటిని వేర్వేరుగా తినడం వల్ల శరీరానికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ రెండిరటిని కలిపి తింటే శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయా? లేకపోతే అనారోగ్య సమస్యల బారిన పడతారా? అనే విషయాలు చాలా మందికి సందేహం ఉంది. ఇంతకీ తేనె, వెల్లుల్లి కలిపి తినవచ్చా? తింటే ఏమవుతుంది? దీనివల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏంటో పూర్తి వివరాల్లో తెలుసుకుందాం. రాత్రిపూట తేనెలో నానబెట్టిన వెల్లుల్లిని ఉదయం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని డ్కెలీ తినడం వల్ల తక్షణమే శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరానికి ఇది యాంటీబయాటిక్‌లా పనిచేస్తుంది. అన్ని రకాల అనారోగ్య సమస్యల నుంచి విముక్తి కలిగించడంలో బాగా ఉపయోగపడుతుంది. అలాగే ఏవైనా ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నట్లయితే డ్కెలీ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి విముక్తి చెందడానికి తేనె, వెల్లుల్లి బాగా ఉపయోగపడుతాయి. దీర్ఘకాలికంగా దగ్గుతో ఇబ్బంది పడుతున్నట్లయితే వీటిని తింటే తొందరగా ఉపశమనం పొందుతారు. ఈ రెండిరటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు గొంతు నొప్పి, మంటను తగ్గించడంలో బాగా సహాయపడతాయి.

### వాయు కాలుష్యం

# ఎంత ప్రమాదమో?



ప్రస్తుతం ఉండే జీవనశ్కెలి పూర్తిగా వారిపోయింది. మనుషులు జీవనశ్కెలిలో మార్పులు రావడంతో పాటు వాతావరణంలో కూడా మార్పులు వచ్చాయి. ఈ వాతావరణంలోని మార్పుల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మనుషులు చేసే పనుల వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ఎక్కువగా ప్లాస్టిక్ వాడటం, వ్యర్థాలు, హానికర రసాయనాల వల్ల వాతావరణం మొత్తం కాలుష్యం అవుతుంది. ముఖ్యంగా వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇప్పటికే ఢల్లీలో వాయు కాలుష్య నాణ్యత తగ్గిపోతుంది. స్కూళ్లకు సెలవులు ఇవ్వడం, మాస్క్ పెట్టుకోవడం వంటి రూల్స్ తెచ్చారు. పగటి సమయంలో అసలు దారి కూడా కనిపించడం లేదు. వాతావరణంలో వాయు కాలుష్యం పెరిగిపోవడంతో చాలా మంది చిన్న వయస్సు నుంచే అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రమాదకరమైన వ్యాధులు బారిన పడి దీర్ఘకాలికంగా సమస్యల బారిన పడుతున్నారు. అయితే వాయు కాలుష్యం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయి? తగ్గించుకోవడానికి ఎలాంటి చిట్కాలు పాటించాలో చూద్దాం. వాయు కాలుష్యం వల్ల ఎక్కువగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. కాలుష్యాన్ని ఎక్కువగా పీల్చుకోవడం వల్ల ఊపిరితితత్తులు తొందరగా దెబ్బతింటాయి. అలాగే గుండె ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఈ వాయు కాలుష్యం వల్ల చిన్న వయస్సు నుంచే గుండె పోటు ప్రమాదాల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాహనాల నుంచి వచ్చే గాలి శరీరంలోని ఊపిరితిత్తులకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత రక్తప్రవాహంలోకి ప్రవేశించి, గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ వాయు కాలుష్యం వల్ల కొరోనరీ హార్ట్ డిసీజ్ బారిన పడిన వారి సంఖ్య పెరుగుతోంది. రక్తనాళాల్లో నానోపార్టికల్స్ పేరుకుపోయి మరింత తీవ్రమవుతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ వాయు కాలుష్యం కారణంగా భారతదేశంలో ప్రతి ఏటా 6 లక్షల మందికి పైగా మరణిస్తున్నారు. కలుషితమైన గాలిని పీల్చడం వల్ల రక్తపోటు కూడా అధికం అవుతుందట. అలాగే శ్వాసకోశ సంబంధిత సమస్యల బారిన కూడా పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్యం ఉంటే ఎక్కువగా బయటకు వెళ్లవద్దు. అవసరమైన సమయాల్లోనే వెళ్లడం మంచిది. అలాగే ఇంట్లో చెట్లు నాటడం, బయట కూడా నాటడం వంటివి చేయాలి. వ్యాయామం చేయడం వంటివి కూడా చేయాలి. బయటకు ఎక్కడికి వెళ్లిన కూడా తప్పకుండా మాస్క్ ధరించాలి.

# నిలబడి నీళ్లు తాగుతున్నారా?



నీరు అనేది ఈ ప్రపంచంలో ఉన్న ప్రతీ జీవికి ముఖ్యమే. నీరు లేకపోతే మనిషి అసలు జీవించలేడు. డ్కెలీ నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అయితే చాలా మంది దాహం వేసినప్పుడు నీరు తాగుతుంటారు. మరికొందరు ఆరోగ్యానికి మంచిదని తాగుతుంటారు. అయితే సాధారణంగా నీరు ఎక్కువ మంది నిలబడి తాగుతారు. భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చోని తాగుతారు. కానీ రోజులో ఎక్కువ శాతం నిలబడి మాత్రమే తాగుతుంటారు. అయితే నిలబడి నీళ్లు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు నిలబడి తాగడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని నిపుణులు అంటున్నారు. అసలు నిలబడి తాగడం వల్ల వచ్చే సమస్యలు ఏంటి? దీని నుంచి విముక్తి చెందడం ఎలాగో మరి ఈ స్టోరీలో తెలుసుకుందాం.నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే నీరు కూర్చోని మాత్రమే తాగాలిని నిపుణులు సూచిస్తున్నారు. చాలా మంది నిలబడి నీరు తాగుతుంటారు. ఇలా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతింటుందని నిపుణులు అంటున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల ఎసిడిటీ, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే కిడ్నీ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి నీళ్లు ఎప్పుడూ కూడా నిల్చోని తాగవద్దు. కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. ఇలా తాగడం వల్లే ఆరోగ్యానికి ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. నిలబడి నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కావు. వీటి వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారు. కాబట్టి ఎప్పుడూ కూడా నిలబడి కాకుండా కూర్చోని మాత్రమే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. బాడీ హైడ్రేట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే వాటర్ ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారు. నీరు తాగడం వల్ల చర్మం కూడా కాంతివంతంగా ఉంటుంది.

# ఈ ఆకులను చెత్తలో పడేస్తున్నారా..



ఆకుకూరలు, దుంపలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని డ్కెలీ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే మార్కెట్లో ఎన్నో రకాల ఆకుపచ్చ కూరగాయలు కనిపిస్తాయి.చాలా మంది ఎక్కువగా ముల్లంగిని కొంటుంటారు. ఈ దుంపలను తినడం వల్ల ఆరోగ్యానికి ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. అయితే కొందరు ఈ దుంపలకు ఆకులు కూడా ఉంటాయి. వీటిని కొందరు పడేసి, కేవలం ముల్లంగిని మాత్రమే తింటారు. ఇందులోని ఉండే పోషకాల గురించి తెలియక చాలా మంది చెత్తలో పడేస్తారు. కానీ ఈ ఆకుల వల్ల కొన్ని అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మిగతా ఆకుకూరలు ఎలా ఆరోగ్యానికి మేలు చేస్తాయో.. ఇవి కూడా అలాగే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది. ఈ ముల్లంగిలోనే కాకుండా ఆకుల్లో కూడా ఎన్నో ప్రొటీన్లు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాగా ఉపయోగపడతాయి. మరి ఈ ముల్లంగి ఆకులను ఎలా వండుకుని తింటే ఆరోగ్యానికి మంచిది? అనే పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. ముల్లంగిలోనే కాకుండా వాటి ఆకుల్లో కూడా పీచు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి, బి9, సోడియం, మెగ్నీషియం, క్లోరిన్, కార్బోహైడ్రేట్లు వంటివి పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులను పడేయకుండా వాడటం వల్ల పైల్స్, హై బ్లడ్ షుగర్, గుండె జబ్బులు, మధుమేహంతో పాటు అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా విముక్తి పొందవచ్చు. ముల్లంగి కంటే వాటి ఆకుల్లోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కాపాడుతుంది. పైల్స్ సమస్య ఉన్నవారు ఆ ఆకులను తినడం వల్ల సమస్య క్లియర్ అవుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, మంట, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ముల్లంగి ఆకుల్లో కేలరీలు తక్కువగా పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటివి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా కాపాడుతుంది.

# టీ చేసేటప్పుడు ఈ మిస్టేక్స్ చేస్తున్నారా!




ఉదయం లేచిన వెంటనే టీ తాగకపోతే కొందరికి అసలు రోజూ కూడా గడవదు. సాధారణంగా ఎవరికైనా సూర్యోదయంతో డే స్టార్ట్ అయితే.. కొందరికి మాత్రం టీతోనే స్టార్ట్ అవుతుంది. టీ ప్రేమికులు రోజులో ఎన్నిసార్లు టీ తాగుతారో అసలు లెక్క ఉండదు. సమయం సందర్భం లేకుండా టీ, కాఫీలు తాగుతుంటారు. అయితే ఈ టీలు ఎక్కువగా తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీ, కాఫీల్లో ఉండే కెఫిన్ ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఎక్కువగా టీ, కాఫీ తాగడం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయి. అయితే టీ చేసే సమయంలో కొందరు తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. దీనివల్ల లేని పోని అనారోగ్య సమస్యలను కోరి తెచ్చుకుంటారు. టీ అనేది లిమిట్‌గా తాగితేనే ఆరోగ్యానికి మంచిది. కానీ అధికంగా తాగడం వల్ల తప్పకుండా సమస్యలను ఎదుర్కొంటారు. అయితే టీ చేసేటప్పుడు కొన్ని తప్పులు చేయకూడదు. ఇలాంటివి చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. మరి టీ చేసేటప్పుడు చేయకూడని ఆ తప్పులేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాధారణంగా టీ అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఎక్కువగా ఈ టీని తాగుతుంటారు. అయితే టీని పాలు, చక్కెర, టీ పొడి, అల్లం, నీరు వంటివి వేసి చేస్తుంటారు. అయితే ఇలా అన్ని ఒకసారి కలిపి పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇలా ఒకసారి కలిపి మరిగించడం వల్ల టీ టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి కూడా అంత మంచిది కాదట. ముందుగా పాలు, నీరు మరిగించిన తర్వాత అల్లం వేసి మరిగించాలట. అల్లాన్ని ఎక్కువగా సమయం మరిగించకూడదట. టీ టేస్ట్‌గా రావాలని కొందరు ఎక్కువ సమయం మరిగిస్తారు. ఇలా టీని ఎక్కువ సమయం మరిగిస్తే అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి టీ చేసేటప్పుడు ఎప్పుడూ కూడా ఈ మిస్టేక్ చేయవద్దు. తలనొప్పి, టెన్షన్‌గా ఉన్న సమయాల్లో టీ బాగా ఉపయోగపడుతుంది. అయితే టీ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. రోజులో ఒకటి నుంచి రెండు సార్లు టీ తాగవచ్చు. కానీ మరీ ఎక్కువ సార్లు తాగడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడతారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
BUSINESS బిజినెస్


# హాల్‌మార్కింగ్ లేని బంగారు
## ఆభరణాలపై కేంద్రం కీలక ప్రకటన..!

దేశవ్యాప్తంగా చాలాచోట్ల హాల్‌మార్కింగ్ లేని బంగారు ఆభరణాలను చాలాచోట్ల విక్రయాలు సాగుతున్నాయి. తాజాగా పలు రాష్ట్రాల్లోని 18 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ లేని బంగారు ఆభరణాలను విక్రయించబోమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. హాల్‌మార్కింగ్ రూల్ జూన్ 23, 2021 నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.40 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్క్ అయ్యాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వం వివిధ దశల్లో హాల్‌మార్క్ అమలు చేస్తూ వస్తున్నది. అయితే, కల్తీ ఆభరణాల బారి నుంచి రక్షించేందుకు భారత ప్రభుత్వం ఇప్పుడు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హాల్‌మార్కింగ్ ఆభరణాల నియమాన్ని అమలు చేస్తోంది. ఈ రూల్ దేశంలో 23 జూన్ 2021లోనే రూపొందించింది. కానీ, వివిధ జిల్లాల్లో దశలవారీగా అమలు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ 18 జిల్లాల్లో అమలు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఇలాంటి 361 జిల్లాలున్నాయి. ఇక్కడ హాల్‌మార్కింగ్ లేని నగలు విక్రయించరు. దేశంలోని ఆభరణాల రిజిస్ట్రేషన్‌పై ప్రభుత్వం ప్రస్తుతం కసరత్తు చేస్తోంది. దేశంలో నమోదైన నగల వ్యాపారుల సంఖ్య సైతం మునుపటితో పోలిస్తే చాలా పెరగడానికి ఇదే కారణం. గతంలో రిజిస్టర్ అయిన నగల వ్యాపారుల సంఖ్య 34,647 ఉండగా.. ఇప్పుడు ఈ సంఖ్య 1,94,039కి పెరిగింది. హాల్‌మార్కింగ్ కేంద్రాల సంఖ్య కూడా 945 నుంచి 1,622కి పెరిగింది. మీరు కొనుగోలు చేసే ఆభరణాలపై హాల్‌మార్క్ ఉంటే.. అది నిజమైనా హాల్‌మార్కింగ్ అవునా? కదా? అనే అనుమానం ఉంటే.. బీఐఎస్ మొబైల్ యాప్ ద్వారా గుర్తించేందుకు వీలుంది. ఈ యాప్‌ని సహాయంతో కస్టమర్ హాల్‌మార్క్ బంగారు ఆభరణాల ప్రామాణికతను ధ్రువీకరించుకోవచ్చు. ఫేక్ అని తేలితే బీఐఎస్ మార్క్ దుర్వినియోగంపై సైతం ఫిర్యాదులు చేయొచ్చు.





# క్షణాల్లోనే లక్షల కోట్లు హాం ఫట్

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం (నవంబర్ 18) భారీ నష్టాలతో మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలు మొత్తం దిగువకు పయనిస్తున్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో అన్ని సూచీలు గ్రీన్‌లో ప్రారంభమయ్యాయి. కానీ ఆ తర్వాత సెన్సెక్స్, నిఫ్టీ ఎరుపులోకి జారుకున్నాయి. దీంతో మిగతా సూచీలు కూడా రెడ్‌లోకి మారాయి. ఈ నేపథ్యంలో ఉదయం 9.53 నిమిషాల నాటికి సెన్సెక్స్ 421 పాయింట్ల నష్టంతో 77,159 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 137 పాయింట్లు తగ్గి 23,396 పరిధిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 68 పాయింట్లు లాభపడి 50,249 స్థాయిలో ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 152 పాయింట్లు నష్టపోయింది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల్లోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. ప్రారంభ ట్రేడింగ్‌లో మెటల్, ఆటో రంగ షేర్లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. హిందాల్కో 4% కంటే ఎక్కువ పెరిగింది. హీరో మోటోకార్ప్, ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా, బీఈఎల్ అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. డాక్టర్ రెడ్డిస్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, గ్రాసిమ్, విప్రోలు అత్యధికంగా క్షీణించాయి దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా కాలం తర్వాత క్షీణించాయి. దాదాపు ఒకటిన్నర నెలలుగా మార్కెట్‌లో విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బెంచ్‌మార్క్ సూచీలైన బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ గరిష్ట స్థాయి నుంచి 9 నుంచి 10 శాతం పడిపోయాయి. గత వారం నిఫ్టీ 200 రోజుల సగటు కంటే దిగువకు పడిపోయింది. ఇక ఈ వారం కూడా నెగిటివ్ ట్రిగ్గర్లతోనే ప్రారంభం అవుతుండటం ఆందోళన కలిగించే అంశమని చెప్పవచ్చు. అయితే గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ %జూ%గా%% భారత్‌పై అధిక రేటింగ్‌ను ఇచ్చింది. అమెరికాలో ట్రంప్ విజయం తర్వాత, బ్రోకరేజ్ చైనాకు బదులుగా భారతదేశ మార్కెట్‌ను మొదటి ఎంపికగా పేర్కొంది. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే రేట్లు తగ్గించడానికి తొందరపడదని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ రేటు తగ్గింపును వాయిదా వేసే అవకాశం ఉండటంతో అమెరికన్ మార్కెట్లు భయపడ్డాయి. గత 2 రోజుల్లో డౌ 500 పాయింట్లు, నాస్‌డాక్ 550 పాయింట్లు పతనమయ్యాయి.

# డాలర్‌తో పోల్చితే డేంజర్ జోన్‌లో రూపాయి



ఈ సంవత్సరం చివరి నాటికి డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ మరింత బలహీనపడవచ్చని ఆర్థిక నిపుణులు అంటున్నారు. డాలర్ బలపడటం, చైనా కరెన్సీ యువాన్ బలహీనపడటం వల్ల స్థానిక కరెన్సీ ఒత్తిడిలో ఉండవచ్చని చెబుతున్నారు. ఈ క్రమంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపాయికి మద్దతు ఇవ్వడానికి కరెన్సీ మార్కెట్లో చురుకుగా ఉంటుందని భావిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రకారం ఈ సంవత్సరాంతానికి రూపాయి డాలర్‌కు 85 స్థాయిని తాకవచ్చన్నారు. గురువారం నాడు రూపాయి 84.41 వద్ద ముగిసింది. కరెన్సీ మార్కెట్ శుక్రవారం మూసివేయబడిరది. నవంబర్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పటికే 0.33 శాతం క్షీణించింది. సెప్టెంబరు వరకు చాలా వరకు స్థిరంగా ఉన్న స్థానిక కరెన్సీ, ఖా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, ఖాలో డొనాల్డ్ ట్రంప్ విజయంతో రేటు తగ్గింపు తర్వాత ఒత్తిడి మొదలైంది. తక్కువ బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ మిగులు డాలర్‌ను బలోపేతం చేస్తాయని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ గౌరా సేన్ గుప్తా అన్నారు. యువాన్ బలహీనపడటం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో రూపాయిపై ఒత్తిడిని ఉంటుందన్నారు. అక్టోబరు నుంచి నవంబర్ 8 వరకు రూపాయి క్షీణత వేగాన్ని పరిమితం చేయడానికి %=%దీ%×% వి 15.5 బిలియన్ల నికర విక్రయాన్ని చేసింది. నవంబర్ 8తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 675.7 బిలియన్ డాలర్లకు తగ్గాయి. రూపాయి పతనాన్ని ఆపడానికి, కరెన్సీ మార్కెట్‌లో %=%దీ%×% వి జోక్యం చేసుకుంది. ఈ క్రమంలో గత ఆరు వారాల్లో విదేశీ మారక నిల్వలు 29 బిలియన్ డాలర్లు తగ్గాయి. విదేశీ మారకపు మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం సాధారణం కంటే ఎక్కువగా ఉందని, డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయికి సెంట్రల్ బ్యాంక్ మద్దతునిస్తుందని మార్కెట్ పార్టిసిపెంట్లు చెబుతున్నారు. మరోవైపు విదేశీ మారకపు మార్కెట్‌లో సెంట్రల్ బ్యాంక్ జోక్యం అసాధారణమైన అస్థిరతను నిరోధించడమేనని, పరిమితిని లక్ష్యంగా చేసుకోలేదని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల చెప్పారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 84.50 స్థాయిలో పరీక్షించబడుతుందని బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ అన్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడైన తర్వాత డాలర్ బలపడటం, విదేశీ ఇన్వెస్టర్ల ఉపసంహరణ సహజమేనని గుర్తు చేశారు. రూపాయి 84 స్థాయిని దాటిన తర్వాత పరిమిత జోక్యాన్ని చూశామన్నారు. కాబట్టి %=%దీ%×% విచర్యలు కూడా కీలకమని ప్రస్తావించారు. నవంబర్‌లో ఇప్పటివరకు 10 సంవత్సరాల ఖా బాండ్లపై రాబడి 20 బేసిస్ పాయింట్లు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు డాలర్‌తో రూపాయి మారకం విలువ 1.2 శాతం క్షీణించగా, ఈ ఏడాది రూపాయి 1.5 శాతం బలహీనపడిరది.

# మరిన్ని సీఎన్‌జీ మోడళ్లు



గ్రామీణ, పట్టణ విపణుల్లో సీఎన్‌జీ ఇంధనంతో నడిచే కార్లకు గిరాకీ పెరుగుతోందని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) పూర్తి కాల డైరెక్టర్, సీఓఓ తరుణ్ గార్గ్ వెల్లడిరచారు. ప్రస్తుతం తాము సీఎన్‌జీతో నడిచేలా గ్రాండ్ ఐ10 నియోస్, ఆరా, ఎక్స్‌టర్ మోడళ్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. 2021-22లో హ్యుందాయ్ దేశీయ విక్రయాల్లో సీఎన్‌జీ మోడళ్ల వాటా 9.1% కాగా, 2023-24 కల్లా 11.4 శాతానికి పెరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-అక్టోబరులో ఈ వాటా 12.8 శాతానికి చేరిందన్నారు. గిరాకీ పెరుగుతున్నందున, సీఎన్‌జీ మోడళ్లు మరిన్ని విడుదల చేస్తామని వివరించారు. 'ప్రస్తుతం భారత్‌లో 7,000కు పైగా సీఎన్‌జీ స్టేషన్లు ఉన్నాయి. 2030 నాటికి ఇవి సుమారు 17,500కు చేరే అవకాశం ఉంద'ని తరుణ్ తెలిపారు. సీఎన్‌జీ వాహన విక్రయాలు పెంచుకునేందుకే హెచ్‌ఎంఐఎల్ డ్యూయెల్-సిలిండర్ వ్యవస్థ, విస్తారమైన బూట్ స్పేస్, అధిక ఇంధన సామర్థ్యంతో 'హై-సీఎన్‌జీ డ్యుయో'ను తన ఎక్స్‌టర్, గ్రాండ్ ఐ10 నియోస్ మోడళ్లలో పరిచయం చేసింది. అధిక మైలేజీ, భద్రత, బూట్ స్పేస్ కోరుకునే వినియోగదార్ల కోసం వీటిని తీసుకొచ్చింది. వీటి రాకతో అక్టోబరు మొత్తం విక్రయాల్లో సీఎన్‌జీ విభాగ వాటా 14.9 శాతానికి పెరిగిందని తరుణ్ వెల్లడిరచారు.




# ఎఫ్అండ్‌వోలో ఐదు స్టాక్స్‌పై నిషేధం..!

ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో ట్రేడిరగ్ (ఎఫ్అండ్‌వో) చేయకుండా ఐదు స్టాక్స్‌పై జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) నేడు నిషేధం విధించింది. ఈ స్టాక్స్‌కు చెందిన మార్కెట్ వైడ్ పొజిషన్ లిమిట్ (ఎండబ్ల్యూపీఎల్) 95 శాతాన్ని దాటి పోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది.నిషేధిత జాబితాలో ఆర్తి ఇండస్ట్రీస్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్, జీఎన్ఎఫ్‌సీ, గ్రాన్యూల్స్ ఇండియా, హిందుస్థాన్ కాపర్ సంస్థల షేర్లున్నాయి. "వినియోగదారులు ఈ సెక్యూరిటీల డెరివేటివ్ కాంట్రాక్ట్‌ల పొజిషన్‌లను ఆఫ్‌సెట్ చేసుకోవడానికి మాత్రమే ట్రేడ్ చేయాలని, ఓపెన్ పొజిషన్లలో ఏమైనా పెరుగుదల కనిపిస్తే జరిమానాలు విధించడంతోపాటు.. క్రమశిక్షణ చర్యలు తీసుకొంటాం" అని ఎన్ఎస్ఈ ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో ఎఫ్అండ్‌వో ట్రేడిరగ్‌లో ఈ స్టాక్స్‌కు సంబంధించిన కొత్త పొజిషన్లు ఇవ్వరు. ప్రస్తుత పొజిషన్లను తగ్గించుకోవడానికి మాత్రమే అనుమతిస్తారు. మార్కెట్లో మార్పులకు అనుగుణంగా ఎన్ఎస్ఈ రోజువారీ బ్యాన్ లిస్ట్‌ను విడుదల చేస్తుంది.

# వెలుగులోకి నయా యూపీఐ స్కామ్..

యూపీఐ పేమెంట్ సిస్టమ్స్ ద్వారా రెస్టారెంట్లను టార్గెట్ చేస్తూ జరుగుతున్న స్కామ్ గురించి మంగళూరుకు చెందిన ఓ హెరిటల్ వ్యాపారి సోషల్ మీడియాలో తన అనుభవాన్ని పంచుకున్నారు.తమ బిల్లు కంటే ఎక్కువ సొమ్ము పంపినట్లు చెప్పి తమ సొమ్మును రీఫండ్ చేయమని కోరతారు. సొమ్మును మళ్లీ యూపీఐ ద్వారానే రీఫండ్ చేయాలని మోసపూరిత క్యూఆర్ కోడ్స్‌ను పంపుతున్నారని ఆయన హెచ్చరించారు. మంగళూరు వ్యాపారి ఈ మోసం బారిన పడకుండా తృటిలో తప్పించుకున్నాడు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో హిందీ మాట్లాడే వ్యక్తి నుంచి కాల్ వచ్చిందని, అతను మొదట నూడుల్స్ అడిగాడు. కానీ మెనూలో అది లేదని నేను అతనికి తెలియజేయడంతో అతను ఐదు బిర్యానీలు ఆర్డర్ చేశాడు. అలాగే వాటర్ బాటిల్స్‌తో కలిపి అతని బిల్లు రూ. 1,760 అయ్యిందని చెప్పాను కాల్ చేసిన వ్యక్తి యూపీఐ ద్వారా తన సొమ్మున చెల్లిస్తానని చెప్పాడు. తన స్నేహితులు వచ్చి ఆర్డర్ తీసుకుంటారని స్పష్టం చేశాడు. కొద్దిసేపటి తర్వాత అతను రూ. 1 బదిలీ చేసి నాకు అది వచ్చిందో లేదో ధృవీకరించమని అడిగాడు. నేను నా మెసేజ్ ను చెక్ చేసినప్పుడు, నా ఖాతాలో రూ. 1 జమ అయినట్లు నోటిఫికేషన్ వచ్చింది. అయితే ఈ లావాదేవీతోనే ఆ వ్యాపారికి అనుమానం వచ్చింది. లావాదేవీ సందేశంలో నా ఫోన్ నంబర్ కనిపించదని, కానీ అతను పంపిన స్క్రీన్ షాట్‌లో నెంబర్ కనిపించడంతో అలెర్ట్ అయ్యాడు. ఆ వ్యక్తి తర్వాత మళ్లీ ఫోన్ చేసి పొరపాటున రూ.11,760 ట్రాన్స్ ఫర్ చేశానని, అది రూ.10వేలు అదనపు చెల్లింపు అని పేర్కొన్నాడు. నేను నా సందేశాలను తనిఖీ చేసినప్పుడు, నా ఖాతాలో రూ. 11,760 జమ అయినట్లు నోటిఫికేషనన్ కనిపించిందని వ్యాపారి చెప్పారు.







# టాటాల చేతికి పెగట్రాన్ ఐఫోన్ ప్లాంట్!

తమిళనాడు (చెన్నై)లోని ఐఫోన్ ప్లాంటును స్వాధీనం చేసుకునేందుకు తైవాన్ సంస్థ పెగట్రాన్‌తో టాటాలు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. తమ తయారీ కార్యకలాపాలను చైనా నుంచి వెలుపలికి మళ్లించేందుకు ఐఫోన్ల సంస్థ యాపిల్, మన దేశాన్ని ఎంచుకుంది. అందువల్లే తైవాన్‌కు చెందిన కాంట్రాక్ట్ తయారీ సంస్థ పెగట్రాన్ మన దేశంలో ఐఫోన్లను రూపొందించేందుకు చెన్నైలో ప్లాంటు నిర్మించింది. ఇప్పుడా ప్లాంటులో మెజార్టీ వాటా స్వాధీనం చేసుకునేందుకు పెగట్రాన్‌తో టాటా ఎలక్ట్రానిక్స్ ఒప్పందం చేసుకోవడమే కాక, సంయుక్త సంస్థను నెలకొల్పుతున్నట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. ఆ ప్లాంటులో 60% వాటాను స్వాధీనం చేసుకుంటున్న టాటా, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుందని, 40% వాటా ఉండే పెగట్రాన్ ఇతర కార్యకలాపాలను నిర్వహించడంతో పాటు సాంకేతిక మద్దతును అందిస్తుందని సమాచారం. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయినందున, చైనా - అమెరికాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయనే భావన ఉంది. ఈ నేపథ్యంలో మనదేశం ఐఫోన్ల తయారీలో కీలకపాత్ర పోషించనుంది. ఇప్పటికే తైవా న్ సంస్థ విస్ట్రన్, కర్ణాటకలో నెలకొల్పిన ఐఫోన్ ప్లాంటును టాటా గతేడాది స్వాధీనం చేసుకుంది. తమిళనాడులోని హొసూర్‌లో మరో ఐఫోన్ ప్లాంటును టాటాలు నిర్మిస్తున్నారు. చెన్నై ప్లాంటు కూడా టాటాల చేతికి వస్తే, ఐఫోన్ల సరఫరాలో టాటాల పాత్ర మరింత అధికమవుతుంది. మనదేశంలో చూస్తే, మరో సంస్థ ఫాక్స్‌కాన్ మాత్రమే ఐఫోన్లు తయారు చేస్తోంది. గతేడాది ప్రపంచవ్యాప్త ఐఫోన్ల సరఫరాలో మనదేశ వాటా 12-14% కాగా, ఈ ఏడాది అది 20-25 శాతానికి పెరుగుతుందనే అంచనాలున్నాయి.

## తొలి టెస్టులో అరంగ్రేటం చేయనున్న

# యువ ఆల్ రౌండర్..!



నవంబర్ 22న ప్రారంభమయ్యే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భాగంగా కొన్ని కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాల వల్ల మొదటి మ్యాచ్‌కి అందుబాటులో లేకపోవడంతో, జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు ఒక నివేదిక పేర్కొంది.రోహిత్ కి కొడుకు పుట్టడంతో తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి బీసీసీఐ అనుమతితో మొదటి టెస్ట్‌కు దూరంగా ఉంటున్నారు. అడిలైడ్‌లో జరిగే రెండో పింక్ బాల్ టెస్టు కోసం రోహిత్ జట్టులో చేరతారని భావిస్తున్నారు. దీంతో వైస్ కెప్టెన్, ప్రస్తుతం జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ అయిన బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నట్లు వెల్లడిరచింది. బుమ్రా నాయకత్వంలో జట్టు బౌలింగ్ విభాగం మరింత ఉత్సాహంతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ ను ఇబ్బందులకు గురిచేయగలదు.ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి టెస్ట్‌లో తన అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది. పెర్త్ పిచ్ అదనపు బౌన్స్ అవ్వనుండటంతో నితీష్ కుమార్ నాలుగో పేసర్ గా జట్టులో ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నితీష్ రావడంతో బౌలింగ్ విభాగం మరింత బలంగా తయారైంది. రాహుల్, ఇంట్రా-స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్ సమయంలో గాయపడినప్పటికీ, స్టేడియంలో సాధారణ ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. ఇది జట్టుకు ఊరట కలిగించే విషయం. రాహుల్ ఈసారి రాణించడం జట్టుకు అత్యంత కీలకం కానుంది. యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లతో భారత బ్యాటింగ్ లైనప్ గాఢలో పడుతుందని అందని ఆశిస్తున్నారు. బౌలింగ్ విభాగంలో ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్ వంటి ఫాస్ట్ బౌలర్లకు మద్దతుగా, జట్టులో సీనియర్ ఆటగాళ్ల సలహాలు కీలకమవుతాయి.



## భారత్ జట్టుకు గుడ్‌న్యూస్..?

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా టూర్‌లో టెస్ట్ సిరీస్‌కు ఆడడంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవలే రోహిత్ తండ్రైన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, అతను కొంచెం ఆలస్యంగా భారత జట్టులో భాగం అవ్వనున్నాడు. తాజా సమాచారం ప్రకారం పెర్త్ టెస్టు సందర్భంగా రోహిత్ శర్మ భారత జట్టులో చేరనున్నాడు. అయితే, తొలి టెస్టులో ఆడలేడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టుకు అతను అందుబాటులో ఉంటాడు. అతని నిష్క్రమణపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు జరగనుంది. రోహిత్ గైర్హాజరీతో జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీని చేపట్టనున్నాడు. ఓ సమాచారం ప్రకారం, పెర్త్ టెస్ట్ సమయంలో కూడా రోహిత్ భారత జట్టులో భాగం కాగలడు. ఈ టెస్టు మధ్యలో అతడు ఆస్ట్రేలియా వెళ్లవచ్చు. ఇది జరగకపోతే అడిలైడ్ టెస్టు నుంచి టీమిండియాతో కలిసి ఉంటాడు. నవంబర్ 15న రోహిత్ రెండోసారి తండ్రి అయ్యాడు. అతని భార్య రితికా సజ్దే ఒక కొడుకుకు జన్మనిచ్చింది. రోహిత్ తన పుట్టబోయే బిడ్డ కోసం ఇప్పటికే బీసీసీఐ నుంచి పితృత్వ సెలవు తీసుకున్నాడు. దీంతో తొలి టెస్టులో ఆడడం అతనికి కష్టమైంది. తన కుటుంబంతో కొంత సమయం గడపాలని అనుకుంటున్నాడని, అందుకే తొలి టెస్టులో ఆడలేనని చెబుతున్నారు. పెర్త్ టెస్టుకు రోహిత్ శర్మ అందుబాటులో లేకపోవడంతో భారత జట్టు కొత్త ఓపెనింగ్ జోడీని తయారు చేయవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, యశస్వి జైస్వాల్‌తో పాటు ఇన్నింగ్స్‌ను ఓపెనింగ్ చేయడానికి కెఎల్ రాహుల్‌ను పంపవచ్చు. అయితే, సమస్య ఏమిటంటే, వేలి గాయం కారణంగా శుభ్‌మన్ గిల్ ఆడటం కష్టంగా మారింది.

## టీమిండియా మాజీ కెప్టెన్

# కీలక వ్యాఖ్యలు!



గత మూడేళ్లుగా టెస్టు క్రికెట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. అడపదడపా ఇన్నింగ్స్‌లు తప్పితే పెద్దగా మెరుపులు ఏమీ లేవు. ఈ ఏడాదిలో ఆడిన 12 టెస్టుల్లో 250 పరుగులు మాత్రమే చేశాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్‌లో దారుణంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. విరాట్ పేలవ ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అతడికి మద్దతుగా నిలిచారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో తిరిగి ఫామ్‌లోకి వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కింగ్ తన కెరీర్‌లో ఆస్ట్రేలియా గడ్డపై ఆడే చివరి టెస్టు సిరీస్ కూడా ఇదే అయ్యే అవకాశం ఉందని దాదా అభిప్రాయపడ్డారు. ఓ క్రీడా ఛానల్‌తో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ%చి% ‘విరాట్ కోహ్లీ ఒక ఛాంపియన్ ఆటగాడు. అతని వన్డే గణాంకాలు ఇప్పటికీ మెరుగ్గా ఉన్నాయి. గతంలో విరాట్ ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు క్రికెట్‌లో మంచి విజయాలు సాధించాడు. 2014లో నాలుగు సెంచరీలు చేశాడు. 2018లో ఒక సెంచరీ బాదాడు. ఆస్ట్రేలియాలో అతని రికార్డులు బాగున్నాయి. ఆస్ట్రేలియాలో 6 టెస్టు సెంచరీలు చేశాడు. ఇది మాములు విషయం కాదు. 28, 29, 30 సంవత్సరాల వయస్సులో గేమ్ భిన్నంగా ఉంటుంది. 36, 37 సంవత్సరాల వయస్సులో మరోలా ఉంటుంది. ఆసీస్ గడ్డపై ఎలా ఆడాలో కోహ్లీకి తెలుసు’ అని చెప్పారు. ‘బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని విరాట్ కోహ్లీ సీరియస్‌గా తీసుకుంటాడు. విరాట్ రాణిస్తాడు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఆస్ట్రేలియాలో వికెట్ వేగంగా ఉంటుంది. పిచ్‌పై పేస్, బౌన్స్ ఉంటుంది. కూకబుర్రా బంతితో సీమ్ కూడా ఉంటుంది.



### టీమిండియా మెనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడంతో సంచలన నిర్ణయం

నవంబర్ 22వ తేదీ దగ్గర పడుతుండడంతో ఆస్ట్రేలియాలో టీమిండియా సన్నాహాలు కూడా ఊపందుకున్నాయి. ఐదు టెస్టుల సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించిన టీమ్ ఇండియా గత 6 రోజులుగా పెర్త్‌లో ఉంది. అక్కడ భారత్-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గ్లాస్కర్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ జరగనుంది. ఇక్కడ పెర్త్‌లో, టీమ్ ఇండియా ప్రత్యేక ప్రాక్టీస్ చేస్తోంది. నిన్నటికే ఈ ప్రాక్టిస్ సేషన్ చివరి రోజు.నవంబర్ 10, 11 తేదీల్లో టీమిండియా వేర్వేరు బ్యాచ్‌లుగా పెర్త్‌కు చేరుకుంది. విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లు వేర్వేరు సమయాల్లో ఒంటరిగా పెర్త్‌కు చేరుకున్నారు, అయితే కెఎల్ రాహుల్, ధృవ్ జురెల్ వంటి ఆటగాళ్ళు అప్పటికే ఆస్ట్రేలియాలో భారతదేశం ఎతో ఉన్నారు. పెర్త్ చేరుకున్న టీమ్ ఇండియా మంగళవారం నుంచే ప్రాక్టీస్ ప్రారంభించింది. భారత జట్టు ఇక్కడి వాకా స్టేడియం నెట్స్‌లో ప్రాక్టీస్ చేసింది. ఆ తర్వాత టీమ్ ఇండియా స్పెషల్ ప్రాక్టీస్ మ్యాచ్ నవంబర్ 15 నుంచి వాకా గ్రౌండ్‌లో జరిగింది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఇంతకుముందు ఇండియా ఎతో ఇంటర్-స్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌ను షెడ్యూల్ చేసింది. అయితే అది తరువాత రద్దు చేయబడిరది. బదులుగా, టీమ్ ఇండియా మ్యాచ్ అనుకరణను ప్రాక్టీస్ చేస్తోంది. అంటే టెస్టు మ్యాచ్ లాంటి పరిస్థితిని కల్పించి.. అందులో టీమ్ ఇండియా ఓ వైపు, ఇండియా ఎ మరో వైపు అనే పరిస్థితిని కల్పించి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ సిమ్యులేషన్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్‌లు తొలిరోజు ఘోరంగా విఫలమయ్యారు. అందరూ కొన్ని మంచి షాట్‌లు కొట్టారు. అయితే వాకా ఫాస్ట్ పిచ్‌తో దాదాపు అందరూ ఇబ్బంది పడ్డారు. అది చాలా బౌన్స్‌ను కలిగి ఉంటుంది. వాస్తవానికి నవంబర్ 22 నుంచి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానున్న పెర్త్ స్టేడియం (ఆప్టస్ స్టేడియం)లో టీమ్ ఇండియా నవంబర్ 19 మంగళవారం నుంచి నెట్ సెషన్‌ను ప్రారంభించనుంది. నవంబర్ 19 నుంచి 21 వరకు టీమ్ ఇండియా ప్రాక్టీస్ చేసి, ఆపై 22న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పోటీలు ప్రారంభం కానున్నాయి.



## బుమ్రాకు అంత సీన్ లేదు..

### ఆయన బౌలింగ్‌లో అంత పసలేదు

జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యుత్తమ బ్యాట్స్‌మెన్ కూడా అతని ముందు ఎక్కువ సమయం ఆడలేడు. అయితే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు బుమ్రా గురించి టెన్షన్ పడని ఓ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ కూడా ఉన్నాడని మీకు తెలుసా? ఇప్పటి వరకు బుమ్రా స్వింగ్ బౌలింగ్‌ను సులువుగా ఎదుర్కోవడంతో.. టీమిండియాకు ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉందని అంతా భావిస్తున్నారు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. బుమ్రా ఇప్పటి వరకు టెస్టుల్లో ఈ ఆటగాడిని ఔట్ చేయలేకపోయాడు. ఇక్కడ మనం ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా గురించి మాట్లాడుతున్నాం. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందు, బుమ్రాను ఆడటం చాలా సులభం అంటూ షాకిచ్చాడు. భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ఇప్పుడు కౌంటింగ్ రోజులు మిగిలి ఉన్నాయి. నవంబర్ 22 నుంచి తొలి మ్యాచ్ జరగనుంది. దీంతో బ్యాట్, బ్యాట్‌ల మధ్య యుద్ధం ప్రారంభం కానుంది. పెర్త్‌లోని ఫాస్ట్ పిచ్‌పై ఇరు జట్ల బ్యాట్స్‌మెన్స్, బౌలర్లకు అసలైన టెస్ట్ జరగనుంది. అయితే, దీనికి ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ప్రారంభంలో కొంచెం కష్టమైనప్పటికీ, కాసేపు క్రీజులో నిలిచిన తర్వాత బ్యాట్స్‌మెన్స్ సమర్ధంగా ఎదుర్కొంటారని తెలిపాడు. బుమ్రాను ఆడటంలో ఎటువంటి సమస్య ఎదుర్కోలేదంటూ ఖవాజా చెప్పుకొచ్చాడు. గణాంకాలు కూడా ఇందుకు నిదర్శనంగా మారాయి.

## అతడిని రంగంలోకి దింపుతున్న గంభీర్..

### ఆస్ట్రేలియాకు ఇక నిద్రలేని రాత్రులే..



ఎలాగైనా సరే ఆస్ట్రేలియా పై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవాలని యోచిస్తున్నాడు. అందువల్లే ఈ సిరీస్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా గౌతమ్ గంభీర్ తీసుకున్నాడు. గత రెండు సీజన్ల మాదిరిగానే.. ఈసారి కూడా సిరీస్ దక్కించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నాడు. ఇందులో భాగంగానే అనేక రకాల వ్యూహాలను, ప్రణాళికలను అమలు చేస్తున్నాడు. ఆటగాళ్లతో బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు.. ఆస్ట్రేలియాతో బెస్ట్ ఎలెవెన్ తో బరిలోకి దిగాలని యోచిస్తున్నాడు. స్వదేశంలో సిరీస్ ఆడుతున్న నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు అత్యంత బలంగా ఉంటుంది. పైగా గత రెండుసార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా కోల్పోయింది. దీంతో ఈసారి ఎలాగైనా సిరీస్ గెలవాలనే ఉద్దేశంతో.. ఆస్ట్రేలియా ప్రతీకారంతో ఆడే అవకాశం ఉంది. స్వదేశంలో ఆస్ట్రేలియా పొగరును దించడానికి.. గౌతమ్ గంభీర్ ఒక శక్తివంతమైన బౌలర్ ను రంగంలోకి దింపుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే అతని రాకకు ఏర్పాట్లు మొత్తం పూర్తయ్యాయని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక ఫ్లైట్ ఎక్కి ఆస్ట్రేలియాలో వాలిపోవడమే మిగిలింది. ఆ బౌలర్ నిన్నటిదాకా గాయాలతో ఇబ్బంది పడ్డాడు. లండన్ లో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీలో చికిత్స పొందాడు. తనను తాను నిరూపించుకున్నాడు. డొమెస్టిక్ క్రికెట్లో బెంగాల్ తరఫున ఎంట్రీ ఇచ్చాడు. మధ్యప్రదేశ్ స్టేట్ పై ఏడు వికెట్లతో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఫీల్డింగ్ లోనూ అదే స్థాయిలో ప్రతిభ చూపాడు. ఇన్ స్వింగర్లు.. అవుట్ స్వింగర్లు.. రివర్స్ సింగర్లతో బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. అది గౌతమ్ గంభీర్ కు నచ్చింది. అందువల్లే వెంటనే మహమ్మద్ షమీని ఆస్ట్రేలియా కు ఫ్లైట్ ఎక్కాలని గౌతమ్ గంభీర్ ఆదేశించాడట. ఈ విషయంలో బీసీసీఐ ని గౌతమ్ గంభీర్ రిక్వెస్ట్ చేశాడట. ప్రస్తుతం టీమిండియాలో బుమ్రా మినహా సీనియర్ బౌలర్లు లేదు. పైగా ఆస్ట్రేలియా మైదానాలపై పేస్ బౌలర్లు సత్తా చాటడానికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో షమీ కి గౌతమ్ గంభీర్ అవకాశం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాకు ఇకపై నిద్రలేని రాత్రులు ఉంటాయని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## కెప్టెన్‌గా శ్రేయస్..

## అయ్యర్ సారథ్యంలో సూర్యకుమార్!

నవంబర్ 23 నుండి డిసెంబర్ 15 మధ్య సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024 జరుగుతుంది. ఈ టోర్నీ కోసం 17 మంది సభ్యులతో కూడిన జట్టును ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఎ) ఆదివారం ప్రకటించింది. అందరూ ఊహించినట్టే.. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవరిస్తున్నాడు. అయ్యర్ సారథ్యంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానేలు ఆడనున్నారు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల మొదటి మ్యాచ్‌కు సూర్య దూరం కానున్నట్లు తెలుస్తోంది. రంజీ ట్రోఫీ 2024లో ముంబైకి కెప్టెన్‌గా అజింక్య రహానే ఉన్న విషయం తెలిసిందే. రంజీ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ చెలరేగాడు. రెండు సెంచరీలతో 90.40 సగటుతో 452 పరుగులు చేశాడు. ఒడిశాపై 233 పరుగులు, మహారాష్ట్రపై 142 రన్స్ చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కూడా సారథిగా రహానే వ్యహరిస్తాడని తొలుత వార్తలు వినిపించాయి. కానీ ఎంసీఎ మాత్రం శ్రేయస్ వైపు చూపింది. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా రంజీ ట్రోఫీ జట్టు నుండి తొలగించబడ్డ పృథ్వీ షాకు మరలా చోటు దక్కింది. తనుష్ కోటియన్, సిద్ధేష్ లాడ్ కూడా జట్టులోకి వచ్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2006-7లో ప్రారంభమైంది. తమిళనాడు తొలి విజేతగా నిలిచింది. 2023-24 సీజన్‌లో ఛాంపియన్‌గా పంజాబ్ నిలిచింది.



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్



# మహాదేవ్ శాస్త్రిగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక–గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# షారుఖ్ ఖాన్ తరువాత ఆ రికార్డు అల్లు అర్జున్‌దే



అభిమానుల ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆదివారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. అయితే ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌కు సంబంధించి ఉత్తరాదిలో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమా ట్రైలర్ వేడుకను బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకతో అరుదైన రికార్డును నమోదు చేశాడు అల్లు అర్జున్. ఇప్పటివరకు ఉత్తరాదిలో ఏ నటుడికి రాని విధంగా.. ఒక హీరో సినిమా వేడుకకు 2 లక్షల మందికి పైగా హాజరు అయినట్లు తెలుస్తుంది. ఇంతకుముందు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ పేరిటా నమోదు అయ్యింది. 2011లో షారుఖ్ నటించిన డాన్ 2 సినిమాకి పాట్నాలో ఇదే రేంజ్‌లో అభిమానులు రాగా.. ఇప్పుడు మళ్లీ అదే రేంజ్‌లో కనిపించడంతో ఇండియాకి కొత్త సూపర్ స్టార్ వచ్చాడని.. షారుఖ్ తర్వాత ఆ రేంజ్ ఉన్న హీరో అల్లు అర్జున్ మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ముంబై పుష్ప 2 ప్రమోషన్స్‌లో భాగంగా షారుఖ్ ఖాన్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కాబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే.. ముంబై మొత్తం అట్టుడికి పోతుందని టాక్.



# కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి నెలకొంది. ఆయన చిన్న కుమారుడు శ్రీ సింహా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటి ని వివాహం చేసుకోబోతున్నాడు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి ప్రీ వెడ్డింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ రిసార్ట్స్‌లో జరిగిన ఈ సెలబ్రేషన్స్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు, కీరవాణి సోదరుడు ఎస్ఎస్ రాజమౌళి ఫ్యామిలీతోపాటు స్టార్ హీరో మహేశ్ బాబు, సితార, నరేశ్, పవిత్రా లోకేశ్ తదితరులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ ప్రీవెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కాగా, శ్రీ సింహా ఇటీవలే 'మత్తు వదలరా 2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.




# ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975–77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.

# ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది : నయనతార

నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది.

ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్–ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించు కోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు.




# మంగళం శ్రీనుతో చేతులు కలిపిన భన్వర్‌సింగ్

పుష్ప 2 ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్‌పై అటు యూట్యూబ్‌తో పాటు నెట్టింటా చర్చించుకుంటున్నారు అభిమానులు. కొందరు ఏమో ఈ ట్రైలర్ చూసి కథ మొత్తం ఇది చెబుతుండగా.. మరికొందరు సినిమాలో ఉన్న కీలకమైన విషయాలను పసిగడుతున్నారు. తాజాగా ఒక నెటిజన్ ఏకంగా పుష్ప ట్రైలర్‌ను డీకోడ్ చేశాడు. ఇందులో పుష్పతో గొడవ అయిన అనంతరం అతడిని అంతమొందించడానికి ఎస్పీ భన్వర్ సింగ్ షెకావత్ వెళ్లి మంగళం శ్రీనుతో చేతులు కలిపినట్లు తెలుస్తుంది. మరోవైపు పార్ట్ 2లో పుష్పకి ఫ్లాష్ బ్యాక్ ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో రెండు పెద్ద ఫైట్స్ ఉండబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇందులో ఒకటి గంగమ్మ జాతర ఫైట్ కాగా.. మరోకటి పోర్ట్ ఏరియాలో జరిగేది అని టాక్. అలాగే ఈ చిత్రంలో పుష్పకి చాలా దగ్గరైన వ్యక్తి చనిపోయినట్లు కూడా చూపించడం చూడవచ్చు. ఇవే కాకుండా కన్నడ నటుడు తారక్ పోన్నప్పకి అరగుండు కొట్టించి చెప్పులతో ఊరేగించే సీన్, డాలీ ధనంజయ సీన్, ఎర్రచందనం దుంగలుగా పేర్చి పుష్ప ఉండే సీన్స్ మూవీకి హైలైట్‌గా నిలవబోతున్నట్లు తెలుస్తుంది. అయితే పుష్ప ఏం చేస్తాడో తెలియాలంటే డిసెంబర్ 06 వరకు ఆగాల్సిందే.

# రెహమాన్‌కు ఇచ్చిన మాట కోసం...

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారు. సోమవారం కడపలో జరగనున్న 80వ జాతీయ ముషాయిరా గజల్ ఈవెంట్‌కు అతిథిగా హాజరు కావాలంటూ ఆయనకు ఆహ్వానం అందింది. సంబంధిత నిర్వాహకులు రామ్‌చరణ్‌ను కలిసి ఆహ్వానించారు. గత ఏడాది ఇదే ఈవెంట్‌కు సంగీత దర్శకుడు ఎ.ఆర్ రెహమాన్ హాజరయ్యారు. ఆయన సూచనతో నిర్వాహకులు రామ్‌చరణ్‌ను అతిథిగా ఆహ్వానించారు. అయ్యప్ప దీక్షలో ఉన్నప్పటికీ రెహమాన్ సూచించడంతో చరణ్ సోమవారం రాత్రి 8 గంటలకు జరగబోయే ఈ వేడుకలో పాల్గొనబోతున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో ఉంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ వినూత్నంగా ప్లాన్ చేశారు. ఇటీవల లక్నోలో ఓ ఈవెంట్ నిర్వహించారు. తదుపరి వరుసగా దేశంలోని ముఖ్య నగరాల్లో ఈవెంట్స్ చేయబోతున్నారు. కియారా అడ్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సముద్రఖని, అంజలి, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# ఆ వార్తలు అవాస్తవం : కస్తూరి




తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రముఖ సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ ఫుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే, అంతకుముందు ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్తలను అరెస్ట్‌కు ముందు కస్తూరి ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని స్పష్టం చేశారు. 'నేను పరారీలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ఎక్కడా దాక్కోలేదు. షూటింగ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాను. ఇక్కడ నా ఇంట్లోనే ఉన్నాను. రోజూ షూటింగ్‌కు వెళ్లి ఇంటికి వస్తున్నాను. నా దగ్గర సెల్‌ఫోన్ కూడా లేదు. నా లాయర్‌కు ఇచ్చాను. పోలీసులకు పూర్తిగా సహకరిస్తాను' అని కస్తూరి తెలిపారు. రీసెంట్‌గా తమిళనాడులోని రాజకీయపార్టీ 'హిందూ మక్కల్ కచ్చి' ఏర్పాటు చేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ.. ద్రవిడ పార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరికాదంటూ.. తెలుగువారి పట్ల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తమిళనాడులోని రాజుల అంతఃపురంలో పని చేసేందుకు వచ్చిన తెలుగువాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ, బ్రాహ్మణులను మాత్రం పరాయి వాళ్లుగా చూడటం ఏంటని కస్తూరి ప్రశ్నించింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో కస్తూరి వివరణ కూడా ఇస్తూ.. ద్రవిడ పార్టీలు తన వ్యాఖ్యలను వక్రీకరించాయని అన్నారు. తెలుగు ప్రజలను అవమానించడం తన ఉద్దేశం కాదని తెలిపారు. కేవలం బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం ఏంటని ప్రశ్నించానని, అంతేతప్ప తెలుగువారిని కించపర్చలేదని చెప్పుకొచ్చారు.